Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 13 విశాఖపట్నం, 12 అక్టోబరు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విజయదశమి శుభాకాంక్షలు



పాఠకులు,
ప్రకటన కర్తలు,
హితులు,
సన్నిహితులకు
విజయదశమి
శుభాకాంక్షలు

ఆదివారం మా
కార్యాలయానికి సెలవు

## భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే జ్ఞాపికలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లావోస్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రెండో రోజు శుక్రవారం లావోస్ జరుగుతున్న 21వ ఆసియాన్ ఇండియా, 19వ తూర్పు ఆసియా సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఆసియాన్ దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో 10 ASEANసభ్య దేశాలు, ఎనిమిది భాగస్వామ్య దేశాలు హాజరయ్యాయి.. ఆస్ట్రేలియా, చైనా, భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, రష్యా, అమెరికా ఈ సదస్సులో పాల్గొన్నాయి. మిల్టన్ హరికేన్ కారణంగా చనిపోయినవారికి ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు దేశాల అధినేతలు, పలువురు ప్రముఖులు, ప్రతినిధు



లతో ప్రధాని భేటీ అయ్యారు. అనంతరం ప్రధాని మోదీ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జ్ఞాపికలను అందజేశారు. లావోస్ అధ్యక్షుడు థోంగ్లోన్ సిసౌలిత్, న్యూజిల్యాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌కు కలకాలం గుర్తుండిపోయేలా జ్ఞాపికలను అందజేశారు.

భారతదేశం- లావో మధ్య సంబంధాలను బలోపేతం చేసే విషయంపై లావోస్ ప్రధాని సొనెక్సే సిఫాండోన్‌తో ప్రధాని మోదీ చర్చలు జరిపారు. శిఖరాగ్ర సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చినందుకు సిఫాండోన్‌ను ప్రధాని మోదీ అభినందించారు.

**లావోస్ అధ్యక్షుడికి బుద్ధుని విగ్రహం**

అనంతరం ప్రధాని మోదీ శుక్రవారం లావోస్ అధ్యక్షుడు థోంగ్లోన్ సిసౌలిత్‌తో కూడా భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత లోతుగా చేయడానికి నిబద్ధతను తెలియజేశారు. ఆర్థిక, రక్షణ రంగాలతోపాటు సంస్కృతి, ఇరు దేశాల మధ్య సంబంధాలు, అభివృద్ధి భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ

(మిగతా 2లో)

## పిఠాపురంపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షలు జరుపుతున్నారు. అధికారుల బృందాన్ని పిఠాపురం నియోజకవర్గానికి పంపించి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలపై పరిశీలన చేయించి నివేదికలు తెప్పించుకుంటున్నారు.

ఈ క్రమంలో పిఠాపురంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి.హెచ్.సి.)లో వైద్యులు, సిబ్బంది కొరత, ఎక్స్ రే యూనిట్ పని చేయకపోవడాన్ని గుర్తించారు. దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్, డి.ఎం.అండ్ హెచ్.ఓ.లతో చర్చించారు. తక్షణమే పిఠాపురం సి.హెచ్.సి.లో వైద్యులను, సిబ్బందిని నియమించాలని పవన్ ఆదేశించారు. నియోజకవర్గంలో పెద్ద ఆసుపత్రి అయిన సి.హెచ్.సి.లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదని స్పష్టం చేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలకు

(మిగతా 2లో)

## దుర్గుణాలు అంతం చేసేదే విజయ దశమి - బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజాపితా బ్రహ్మకు మారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశాఖపట్నం సేవా కేంద్రాల ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మహానవమి సందర్భంగా దసరా పండుగ సంబరాలు ఉత్సవం నిర్వహించారు. మీడియా సోదరీ సోదరులందరికీ వ విజయదశమి పండుగ యొక్క ఆధ్యాత్మిక రహస్యం సమాజ పరివర్తన కోసం విశేష కార్యక్రమాలను నిర్వహిస్తూ సందేశం ఇచ్చారు.

విజేఎఫ్ మాజీ అధ్యక్షుడు గంట్ల శ్రీనిబాబు మాట్లాడుతూ, బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో జర్న లిస్టుల సమక్షంలో పండగల వేడుకలు నిర్వహించి, విశిష్టత వివరిస్తారు అని గుర్తు చేశారు. విజయాలకు మారు పేరు విజయ దశమి అన్నారు. అజ్ఞాత వాసంలో వున్న పాండవులు జమ్మి చెట్టు మీద ఉంచిన ఆయుధాలకు పూజ చేసారు అన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి మాట్లాడుతూ, జర్నలిస్టులు, వారి కుటుంబాలకు

(మిగతా 2లో)

## రూ.3.3 కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం




న్యూఢిల్లీ : రూ.3.3 కోట్ల విలువైన 563 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు శుక్రవారం తెలిపారు. డ్రగ్ సిండికేట్‌ను ఛేదించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇద్దరు నైజీరియన్‌లతో పాటు మొత్తం ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అరెస్టయిన ఇద్దరు నైజీరియన్ల నుండి 563 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పక్కా సమాచారం మేరకు నైజీరియాకు చెందిన జాషువాతో పాటు డ్రైవర్, సహచరుడు వినీత్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే జ్ఞాపికలు

సందర్భంగా ప్రధాని మోదీ.. లావోస్ అధ్యక్షుడు థోంగ్లోన్ సిసోలిత్ కి పురాతన కాలానికి సంబంధించిన అద్భుతమైన బుద్ధుని ఇత్తడి విగ్రహం అందించారు.. ప్రాచీనకాలానికి సంబంధించిన బుద్ధుని విగ్రహం.. ఇత్తడితో తయారు చేసి మీనా వర్క్ తో రూపొందించారు. ఇది ఈ పాతకాలపు ఇత్తడి బుద్ధ విగ్రహాన్ని తమిళనాడులో తయారు చేసినది.. ఈ బుద్ధుని విగ్రహాన్ని క్లిష్టమైన మినా (ఎనామెల్) పనితో దీన్ని అలంకరించారు. నైపుణ్యం కలిగిన కళాకారులతో రూపొందించబడిన ఈ విగ్రహం దక్షిణ భారత హస్తకళ, బౌద్ధ తత్వశాస్త్రం సారాంశాన్ని కలిగి ఉంటుంది.

అనంతరం న్యూజిల్యాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో మోదీ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రధాని మోదీ.. మెజెస్టిక్ నెమళ్ల జ్ఞాపికను అందజేశారు. విలువైన రాళ్లతో పొదిగిన ఝులార్ వర్క్‌తో కూడిన అద్భుతమైన వెండి దీపం.. నెమళ్లతో రూపొందిచారు. ఝులార్ పని, విలువైన రాళ్లతో కూడిన ఈ వెండి దీపం జత భారతీయ హస్తకళలకు చెందిన అద్భుతమైన కళాఖండం. ఇది మహారాష్ట్ర శిల్పకళా వారసత్వం.. దీన్ని అద్భుతంగా రూపొందించారు.

ఈ సదస్సులో భాగంగా ప్రధాని మోదీ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, అదేవిధంగా పలు దేశాల ప్రతినిధులతో భేటీ అయ్యారు.

### డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక శ్రద్ధ

అనుగుణంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్ లను పిఠాపురం సి.హెచ్.సి.లో నియమించారు. అదే విధంగా ముగ్గురు స్టాఫ్ నర్సులను, ఒక జనరల్ డ్యూటీ అటెండెంట్ లను నిర్ణయించారు. అలానే ఎక్స్ రే యూనిట్ ను పునరుద్ధరించారు. దీంతో ఎక్స్‌రే యూనిట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీహెచ్‌సీ మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### దుర్గుణాలు అంతం చేసేదే విజయ దశమి - బ్రహ్మా కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి

విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశంలో పండగలు ఆధ్యాత్మిక చిహ్నాలు అని అభివర్ణించారు. పండగల్లో భిన్నత్వం వుంటుంది. శారీరక, మానసిక ఆరోగ్యం కోసం పండగలు దోహదం చేస్తాయి అన్నారు. పాండవులకు సద్గుణాలు వల్లనే విజయం దక్కింది. దుర్గుణాలు వల్లనే కౌరవులు ఓడి పోయారు అని గుర్తు చేశారు. మానవుడు ద్యానం, యోగ సాధన చేసుకోవాలి అన్నారు. ప్రపంచంలో మంచి కన్నా చెడే ఎక్కువగా వైరల్ అవుతుంది అన్నారు. మానవులు చెడు వైపే ఆకర్షితులవుతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల విశాఖ పాత్రికేయుల బృందం మౌంట్ అబూ యాత్రలో పాల్గొని, ఎన్నో విషయాలు నేర్చుకున్నారు అన్నారు. ధ్వని ద్వారా ఆత్మ జాగృతి అవుతుంది అన్నారు. దేశంలో పండగలు వల్లనే సనాతన ధర్మం కొనసాగుతుంది అన్నారు. మానవుల్లో పశు ప్రాయం అంతం చేయడానికే దుర్గాదేవి మహిషాసుర మర్ధిని అవతారం ఎత్తారు అన్నారు. పండగలు పేరిట జంతు హింస చేయడం హేయం అన్నారు. భక్తులు సత్సంప్రదాయలు కొనసాగించుకోవాలీ అన్నారు. దసరా నాడు శమీ వృక్ష పూజ ఎంతో విశిష్ఠత కలిగి ఉంటుంది అన్నారు. ఆయుధ పూజ ఆనవాయితీగా వస్తుంది అన్నారు. జీ వీ ఎం సి గాంధీ పార్కులో శనివారం సాయంత్రం 4 గంటలకు అష్ట శక్తులు గల దుర్గాదేవి చిత్ర పటం ఏర్పాటు చేసి, రావణ దహనం వేడుకలు జరుగుతాయి అన్నారు. దుర్గుణాలు పోవడానికి ఆత్మ శక్తి మేలు కోలపాలి అన్నారు. దుర్వ్యాసనాలు, దుర్గుణాలు అంతం చేసుకోవాలి అని కోరారు. వి జే ఎఫ్ మాజీ ఉపాధ్యక్షుడు నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ, దుష్ట శక్తులు మీద మంచి సాధించిన విజయం చిహ్నం దసరా అన్నారు. రాజస్థాన్ మౌంట్ అబూ యాత్ర విశేషాలు ప్రపంచానికి యు ట్యూబ్ చానెల్ల ద్వారానే విస్తృత ప్రచారం జరిగింది అని కొనియాడారు. మీడియా సమావేశంలో బ్రహ్మా కుమారీస్ సంస్థ ప్రతిని ధులు సునీత, నారాయణ మూర్తి, కొండమ్మ, ఎం. పాపయమ్మ పాల్గొన్నారు.

### రఘురామకృష్ణరాజు కేసులో విచారణకు హాజరైన రిటైర్డ్ అదనపు ఎస్పీ విజయపాల్

గతంలో పోలీస్ కస్టడీ పేరిట తనపై హత్యాయత్నం జరిగిందని ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదుతో గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు షురూ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో నాటి సీఐడీ అడిషనల్ ఎస్పీ విజయపాల్ ఒకరు. ఇటీవలే ఆయన ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, హైకోర్టు ఆయన పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో, రిటైర్డ్ సీఐడీ అదనపు ఎస్పీ విజయపాల్ నేడు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. పశ్చిమ డీఎస్పీ కార్యాలయంలో ఆయనను పోలీసులు విచారిస్తున్నారు. విజయపాల్ గత కొంతకాలంగా ఎక్కడున్నారన్నది తెలియరాలేదు. హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వచ్చి, నేడు విచారణకు హాజరయ్యారు. 2021 మే 14న రఘురామను ఆయన పుట్టినరోజు నాడే సీఐడీ అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఆయనను హైదరాబాద్ నుంచి గుంటూరు సీబీసీఐడీ కార్యాలయానికి తరలించారు. అయితే, తనను సీఐడీ కార్యాలయంలో రబ్బర్ బెల్టుతో, లాఠీతో కొట్టారని, తీవ్రంగా హింసించారని రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్, ఐపీఎస్ ఆఫీసర్ సీతారామాంజనేయులు, మాజీ సీఎం జగన్, అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ విజయపాల్ లపై రఘురామ ఫిర్యాదు చేశారు.

## ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో... పాటల తూటాలు

### పోరాటాల చరిత్రలో ఘన నివాళులు అర్పిద్దాం రండి ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ పిలుపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల అక్టోబర్ 20వ తేదీన సాయంత్రం రెండు గంటలు నుండి 7 గంటల వరకు ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో అను గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని ఆ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు గద్దర్ సాహిత్యము ఈ సమాజం ఉన్నంతకాలం సజీవంగా ఉంటుందని దేవిశ్రీ అన్నారు గొప్ప పాటలు రాసిన చరిత్ర గద్దర్ నేపథ్యం అనేక కళాబృందాలు ద్వారా గద్దర్ గొప్పతనాన్ని గద్దర్ సాహిత్యాన్ని ఈ ప్రపంచంలోకి తీసుకెళ్లడంలో ముందుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ హాజరగుతారని తెలియజేశారు గద్దర్ పాట వినని వారంటూ ఉండరని అటువంటి ప్రజా యుద్ధ నౌక గద్దర్నీ ఒకరోజు స్మరించుకుందాం రండి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనేక కళా సంఘాలు సంస్థలు అధిక సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు ప్రజా కళా మండలి, ప్రజానాట్యమండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రజా ఉద్యమ అమర కళాకారుల వేదిక, జన చైతన్య మండలి, విశ్వజన కళా మండలి, ఉత్తరాంధ్ర సంగీత జానపద కళా పీఠం, పర్యావరణ కళామండలి, బహుజన కళా మండలి వివిధ సంస్థలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నడపబడుతుందని ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో చౌటపల్లి శేషు తదితరులు పాల్గొన్నారు.

## బోసిపోయిన భాగ్యనగరం... ఈసారి మరింత దారుణం!?



ప్రస్తుతం భాగ్యనగరం నిర్మానుష్యంగా మారింది.. భాగ్యనగరం మొత్తం బోసిపోయినట్లు కనిపిస్తుంది. కారణం దాదాపుగా అందరికీ తెలిసిందే! దసరా పండుగ వేళ భాగ్యనగర వాసులంతా తమ తమ సొంత ఊర్లకు ప్రయణమై వెళ్లారు. దీంతో.. భాగ్యనగర రహదారు లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

అవును... దసరా పండుగ వేళ భాగ్యనగరం నిర్మానుష్యంగా మారిపోయింది. నగరంలోని రహదారులన్నీ బోసిపోగా.. ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణికులు లేకుండా ఖాళీగానే తిరుగుతున్నాయి. దసరా పండుగ నేపథ్యంలో వరుసగా సెలవులు రావడంతో నగర జీవులంతా పల్లెబాట పట్టారు.. వారి వారి స్వస్థలాలకు పయనమయ్యారు.

సాధారణంగా సంక్రాతి సెలవుల సమయంలో ఇలాంటి పరిస్థితి ఉంటుంది.. దసరాలోనూ ఉన్నప్పటికీ ఓ మోస్తరుగా ఉంటుంది.. కానీ... ఈసారి సంక్రాంతిని తలపించేలా దసరా పండుగ వేళ పరిస్థితి కనిపిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా... పల్లెకు పండగ కళ వేళ భాగ్యనగరం బోసి పోవడం ప్రతీ ఏటా కామన్ అనే చెప్పాలి.

ఇక నవరాత్రుల్లో భాగంగా ప్రధానా పండుగలైన దుర్గాష్టమి, నవమి, దశమిలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీంతో... బుధవారం నుంచే హైదరాబాద్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని తమ తమ స్వస్థలాలకు ప్రజలంతా కుటుంబ సమేతంగా బయలుదేరి వెళ్లారు. ఈ నాలుగు రోజులూ కుటుంబ సభ్యులతో, ఊరి వాతావరణంలో హాయిగా పండుగను ఎంజాయ్ చేసి తిరిగి రానున్నారు.

ఇక హైదరాబాద్ నగరం నుంచి ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇదే సమయంలో... దక్షిణ మధ్య రైల్వే కూడా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇదే క్రమంలో... విజయవాడ, వరంగల్ నేషనల్ హైవేపై టోల్ ప్లాజా వద్ద బస్సులు, కార్లు భారీగా బారులు తీరాయి.

మరోవైపు దసరా పండుగ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పాఠశాలలకూ సెలవులు ప్రకటించారు. ఈ సెలవులు ఈ నెల 14వ తేదీతో ముగియనున్నాయి. దీంతో... నగరాన్ని విడిచి తమ తమ సొంతూళ్లకు వెళ్లిన వారంతా సోమవారం తర్వాత తిరిగి హైదరాబాద్‌కు ప్రయాణం కానున్నారని అంటున్నారు. అప్పుడు మళ్లీ భాగ్యనగర రహదారులు కిక్కిరిసిపోనున్నాయి!

## అఖిలభారత డ్వాక్రా బజార్ ప్రారంభం



**విజయనగరం:** అఖిలభారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన (సరస్) ప్రారంభమయ్యింది. శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం, విజయనగర ఉత్సవాలను పురస్కరించుకొని, స్థానిక పెద్దచెరువు రోడ్డులోని మాన్సాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను కేంద్ర మాజీ మంత్రి, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో మొత్తం 254 స్టాల్స్ ఏర్పాటు చేసి, మన , రాష్ట్రంతోపాటు 18 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలు, తినుబండారాలు, దుస్తులు, వస్త్రాలు, వివిధ రకాల కలంకారీ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు, గృహోపకరాణాలు, మహిళాసంఘాలు సృజనాత్మకతతో సృష్టించిన కళాకృతులను విక్రయానికి ఉంచారు.

ఈ ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం అశోక్‌గజపతిరాజు మీడియాతో మాట్లాడుతూ మహిళల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు సైతం గౌరవప్రదంగా తమ జీవనాన్ని సాగించేందుకు, వారి ఆర్థికాభివృద్ధికి ఉప ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు తయారు చేసే కళాకృతులు, వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శనకు ఇలాంటి ప్రదర్శనలు వేదికగా నిలుస్తున్నాయని, దీనిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మైసూరు ఉత్సవాల తరహాలో శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో పేదరికాన్ని తగ్గించేందుకు, మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు దోహదం చేస్తాయని అన్నారు. ఇలాంటి ప్రదర్శనను శాశ్వతంగా నిర్వహించేందుకు అమరావతిలో పది ఎకరాలను కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు సహకరించిన వివిధ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. పదిరోజులపాటు నిర్వహించే ప్రదర్శనను ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పరంగా తొలిసారిగా నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, పైడితల్లి అమ్మవారి పండుగను, విజయనగరం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వివిధ వర్గాలతో చర్చించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని ముందుకు వెళు ్తన్నామన్నారు. అందరూ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

ఎంఎల్ఏ పూసపాటి అదితీ విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా మొట్టమొదటిసారిగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళల అద్భుత చేతి నైపుణ్యంతో రూపొందించిన ఎన్నో వస్తువులు, కళాకృతులు, వస్త్రాలను ఈ డ్వాక్రా ప్రదర్శనలో ఉంచారని, వీటిని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సెర్ప్ సిఈఓ వీర పాండ్యన్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, నాబార్డ్ సిజిఎం కెవిఎస్ ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, సిపిఓ పి.మురళి, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, నాబార్డ్ డిడి నాగార్జున, వివిధ శాఖల అధికారులు, డిఆర్‌డిఏ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాలవలస యశస్విని, కొండపల్లి కొండలరావు, ఐవిపి రాజు, బొద్దుల నర్సింగరావు, అవనాపు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నవమి నాడు కన్య పూజ విశిష్టమైనది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేవీ నవరాత్రులలో నవమి రోజు న విశిష్టమైన పూజ కన్య పూజ. రజస్వల కానీ ఆడపిల్లలకు బొట్టు, కాటిక, గాజులు, దేవి ముస్తాబు సామాలు మరియు చదువుకోడానికి పుస్తకాలు, పెన్ను ,పెన్సిల్, రబ్బరు, షార్పనర్, తినడానికి పూరి, శనగలు కూర, చక్కెర పొంగలి, పెరుగ్గారులు ఐదుగురికి గాని, 9 మంది కన్యలకు గాని ఇచ్చి కన్య పూజను చేస్తారు. ఈ ఐదుగురికి దండం పెట్టుకుంటే, సాక్షాత్తు ఆ అమ్మవారికి పూజించినట్లే అని నమ్మకం, కోరికలు తీరుతాయని గొప్ప ఆచారం. అక్కయ్యపాలెం లో శాంతిపురం సమయం హేమంత కుమార్, రూప దంపతులు ఈ పూజలు నిర్వహించారు. కన్యలు ధన్వి శ్రీకరి, బత్తుల సత్య సాన్విక, ఎం కావ్య, వి విజయశ్రీ, విన్నీ, రాజశ్రీ శాంతా సాన్వి తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

శనివారం 12 -10-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం,శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. దశమి తె. 4.11 |
| నక్షత్రం | : శ్రవణం రా. 12.45 |
| వర్జ్యం | : తె. 04.35 ల 06.07 |

## అనకాపల్లి ,కసింకోటలలో కనకదుర్గమ్మలను దర్శించుకున్న భరత్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దసరా నవరాత్రులు సందర్భంగా శు క్రవారం అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత కుమార్ అనకాపల్లి నియోజకవర్గంలో కశింకోట మండలం కనకదుర్గ అమ్మవారు, అనకాపల్లి జీవీఎంసీ పరిధి 80,81 వ వార్డులలో శివశక్తి ఫ్రెండ్స్ శతకం పట్టు,బోయ గూడెం, దాసరి గడ, అరుంధతి నగర్, నూకాలతల్లి గుడి పలుచోట్ల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పలుచోట్ల భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య, 80 వ వార్డు ఇంచార్జ్ KM నాయుడు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, కశింకోట ఎంపీపీ కలగా గున్నయ్య నాయుడు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది శెట్టి గోవింద్,దాడి నారాయణరావు, నూకంబిక అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ బుద్ధ రాజు,కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీను, యువ నాయకులు మలసాల కుమార్ రాజా,పెంటకోట శ్రీను,యువజన విభాగ అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు, కాంద్రేగుల రాము, పల్లెల సాయి కిరణ్, కాంద్రేగుల శ్యామ్,రాజు,సత్తిబాబు, సకల సంతోష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ ఇంటి దొంగ అతడే.. సాధారణ వ్యక్తి కాదు.. పెద్ద శక్తే



ఖుద్స్ ఫోర్స్.. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్జీసీ) విదేశాంగ విభాగం. అంటే.. విదేశాల్లో ఇరాన్ కార్యకలాపాలను చక్కబెట్టే వ్యవస్థ. ఐఆర్జీసీ అంటే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి మాత్రమే జవాబుదారీ. అంతటి పవర్ ఫుల్ దళం అది. అలాంటి ఐఆర్జీసీ హెజ్బొల్లా, హూతీ, హ మాస్ లకు పూర్తి సాయం అందిస్తోంది. కానీ, హమాస్, హెజ్బొల్లా ఉగ్ర సంస్థల అధినేతలను ఇజ్రాయెల్ చాకచక్యంగా మట్టుపెట్టింది. ఇదెలా సాధ్యమైంది?

**అతడి భేటీ అంటే చావే..**


హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, డిప్యూటీ ఫాద్ షుక్ర్, ఆపరేషనల్ చీఫ్.. వీరంతా వరుసగా ఇజ్రాయెల్ చేతిలో చనిపోయారు. హెజ్‌బొల్లా నూతన చీఫ్ సఫీద్దిన్ పైనా ఇజ్రాయెల్ దాడి చేసింది. ఇంత పక్కాగా ఎలా చేస్తోంది..? అనే అనుమానం వచ్చింది. దీనికి కారణం.. ఇరాన్ టాప్ కమాండర్, ఖుద్స్ ఫోర్స్ చీఫ్ ఖానీ ఇజ్రాయెల్ ఏజెంట్‌గా పనియడమే. అంటే.. అతడు భేటీ అవడం ఆలస్యం.. విషయం పసిగట్టి ఇజ్రాయెల్ దాడి చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐఆర్‌జీసీ దళాల్లో ఇజ్రాయెల్ నిఘా సంస్థలు చొచ్చుకొచ్చినట్లు ఇరాన్ బలంగా అనుమానిస్తున్న సంగతి తెలిసిందే.

**విచారణలో గుండెపోటు..**

ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ చీఫ్ ఖానీని ఇరాన్ దళాలు విచారణ చేస్తుండగా.. గుండెపోటుతో కుప్పకూలినట్లు సమాచారం. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అతడి సన్నిహిత టీమ్ లను కూడా ఇరాన్ దళాలు బంధించాయట. ఇటీవల ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహముద్ అహ్మది నజాద్

కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ పై నిఘా కోసం నియమించిన సీక్రెట్ విభాగం చీఫ్ డబుల్ ఏజెంట్ గా మారి తమ సమాచారాన్ని ఇజ్రాయెల్ కు చేరవేశాడని వాపోయారు. 20 మంది నిఘా సిబ్బంది డబుల్ ఏజెంట్లుగా మారి కీలకమైన అణు రహస్యాలను చేరవేశారని తెలిపారు. తమ నిఘా సంస్థ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారి అని 2021లోనే బయటపడినట్లు నజాద్ తెలిపారు. కాగా ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ ఓ ఆపరేషన్ ద్వారా లక్ష అణుపత్రాలను అపహరించింది. వీటిని ఇజ్రాయెల్ ప్రధాని 2018లో బయటపెట్టడం గమనార్హం.

## పదో రోజు- రాజరాజేశ్వరీదేవి



**శ్లోకం: అంబా రౌద్రిణి భద్రకాళీ బగలా జ్వాలాముఖీ వైష్ణవీ, బ్రహ్మాణీ త్రిపురాంతకీ సురసుతా దేదీప్యమానోజ్జ్వలా, చాముండా శ్రితరక్షపోషజననీ దాక్షాయణీ పల్లవీ చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ.**

శరన్నవరాత్రుల్లో అమ్మవారి చివరి అలంకారం రాజరాజేశ్వరీదేవి. భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత. మహాత్రిపుర సుందరిగా పూజలు అందుకుంటుంది. 'అపరాజితాదేవి'గా భక్తులు ఆరాధిస్తారు. పరమేశ్వరుడి అంకం ఆసనంగా.. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను భక్తులకు అనుగ్రహిస్తుందీ తల్లి. యోగమూర్తిగా.. మాయామోహిత మానవ చైతన్యాన్ని ఉద్దీపనం చేస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీ చక్రానికి ఈ తల్లి అధిష్టాన దేవత. లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చన చేయాలి.

విశాఖ సమాచారమ్
శనివారం 12-10-2024

## 'త్రిరాత్ర వ్రతదీక్ష'

అమ్మ దయతోనే సర్వ జగత్తూ నడయాడుతోంది. ఆ అమ్మ కరుణా పారణ. ఆ తల్లి అమృతహృదయ. ఆమె చల్లని చూపులకోసం అఖిలాండాలు ఎదురు చూస్తుంటాయి. అందుకే ఆరాధించడానికి తిథి వార నక్షత్రాలు లేకపోయినా ఈ ఆశ్వీయుజమాసాన వచ్చే శుద్ధ పాడమి మొదలుకుని నవమి వరకు ఆ తల్లిని కొలిచినవారికి కోటిజన్మలలోని పాపరాశి భస్మమవడమే కాదు తుదిలేని పుణ్యరాశి లభ్యవౌతుందట. అందుకే సజ్జను లందరూ ఈ జగాలనేలే జగన్మాత వ్రతాన్ని ఆచరించడానికి వేయ్యి కనులతో ఎదురు చూస్తుంటారని అలా చూసి అమ్మ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరుకున్న కోరికలన్నీ సిద్ధిస్తాయని దేవీభాగవతం చెబుతోంది. ఈ వ్రతరాజాన్నే దుర్గాదేవి వ్రతమని , కుమారీ పూజ అనీ అంటారు. ఈ చల్లని తల్లిని మనలోని తిమిరాంధకారాన్ని పారద్రోలమని రాత్రివేళ అర్చించడం సంప్రదాయం. అందుకే ఈ రాత్రిళ్లను శరన్నవ రాత్రులుగా కూడా అభివర్ణిస్తారు. ఈ తల్లి శక్తి అనంతం, అనిర్వచనీయం. మహిమోపేతం. శరన్నవ రాత్రులలో తల్లి తొమ్మిదిరకాలుగా అర్చించి పూజిస్తారు.

మూడు కన్నులతో , పదహారు చేతులతో త్రిశూలాన్ని ధరించి ఉంటుంది. పాముల కంకణాలతో , నల్లని కంఠంతో , నల్లని వర్ణంతో కనిపించే తల్లిని షోడశ భుజ దుర్గాదేవిగా , ఎనిమిది చేతులతో మహిషి (ఎద్దు) తలమీద ఎక్కి బంగారు వర్ణంతో కనిపించే అమ్మను వనదుర్గాదేవిగా , రుద్రాంశతో సింహవాహన రూఢిగా శ్యామల వర్ణంతో సర్వభూషణ శోభితంగా దర్శనం ఇచ్చే తల్లినిరుద్రాంశ దుర్గాదేవిగాను , వివిధ మణిమయ భూషణాలతో సింహ వాహనాన్ని ఎక్కి శూలినీ దుర్గాదేవి స్వరూపంగా , అష్టభుజాలతో , చంద్రరేఖను ధరించిన శిరస్సులో మూడు కళ్ళతో ప్రకాశించే అగ్ని దుర్గాదేవి స్వరూపంగా , సింహ వాహనంతో జయదుర్గాదేవిగా , మెరుపు తీగ లాంటి బంగారు వర్ణ శరీర కాంతితో , బంగారు పద్మం మీద ఆశీనురాలై , ఇంద్రాది దేవతలందరిచేత స్తుతించబడే వింధ్యావాసిని దుర్గాదేవి స్వరూపంగా ఎర్రని శరీర వర్ణంతో కుడి చేత తర్జనీముద్రని , ఎడమ చేత త్రిశూలాన్ని ధరించి భయంకర స్వరూపంతో రిపుమారిణి దుర్గాదేవి స్వరూపంగా , తెల్లని శరీర వర్ణంతో , మూడు కళ్ళతో ప్రసన్నమైన ముఖంతో ప్రకాశిస్తుంది. కుడివైపు చేతుల్లో అభయముద్ర చక్రాలను ఎడమవైపు నడుంమీద ఒకచేతిని , మరో చేత శంఖాన్ని ధరించి విష్ణు దుర్గాదేవి స్వరూపంగా జగన్మాతను కొలుస్తారు. ఇలా శరన్నవ రాత్రులలో అమ్మను కొలిచిన వారికి సర్వాభీష్టాలు కలుగుతాయి. లిఇలా తొమ్మిదిరోజుల వ్రతం పాటించలేనివారు సప్తమి , అష్టమి , నవమి తిథులలో దీక్ష పాటిస్తారు. దీనిని 'త్రిరాత్ర వ్రతదీక్ష' అని పిలుస్తారు.లి ఇంకొందరు అమ్మ వ్రతంలో భాగంగా బొమ్మల కొలువును తీర్చిదిద్ది చిన్ని పిల్లలకు పప్పు బెల్లాలు , శనగగుగ్గిళ్ళు , ముత్తైదువులకు పసుపు కుంకుమలతో పండు తాంబూలాలు పంచు కొంటారు. నిత్య పూజలు ఆచరిస్తూ, నిత్య నైవేద్యాలు చేస్తూ సుమంగళీ వ్రతాలు, కుంకుమార్చనలు, పుష్పాలంకరణలు, మొదలైనవన్నీ ఈ నవరాత్రి వేడుకల్లో భాగాలై కనులపండువను, భక్తులను ఆనందపరవశులను చేస్తాయి.

అష్టమి అంటే దుర్గాష్టమిని మహాష్టమి అని కూడా అంటారు. ఆ రోజంతా అష్టమి తిథి ఉంటే దుర్గాష్టమి. అలా కాకుండా అష్టమి వెళ్లి ఆనాడే నవమి తిథివస్తే దానిని మహాష్టమి అంటారు. ఈ దుర్గాష్టమి రోజున అమ్మవారిని సహస్ర నామాలతో , కుంకుమార్చనలతోనూ అర్చిస్తే , సత్ సంతాన భాగ్యం కలుగుతుంది. ఈ దుర్గాష్టమి రోజు లలితా సహస్ర నామం పఠించేవారికి ఎలాంటి భయాలు దరిచేరవు. నవరాత్రి దీక్షలో మహానవమి ముఖ్యమైనవి. మంత్రసిద్ధి జరిగే ఈ రోజుని'సిద్ధిదా'అని పిలుస్తారు. నవమి రోజున మహార్నవమి అంటూ పూజ చేస్తారు. పూర్వకాలంలో జైత్రయాత్రలకు వెళ్ళే రాజులు , చక్రవర్తులు నవమి రోజున ఆయుధ పూజలు చేసేవారు. అలా చేయడంవల్ల వారికి విజయం సంప్రాప్తించేది. కాలక్రమంలో అదే ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఆ రోజు వాహనాలు , యంత్రాలున్నవారు సహస్రనామ పూజగానీ , అష్టోత్తర శతనామ పూజ కానీ చేయడం శ్రేయస్కరం కాగలదు.

దశమి రోజున శమీ పూజ చేస్తారు. దీనిని అపరాజిత పూజ అని కూడా పిల్వడం జరుగుతోంది. 'శమి' అంటే జమ్మి చెట్టు . ఈ రోజున జమ్మి చెట్టును పూజిస్తారు. పాండవులు అజ్ఞాత వాసానికి వెళుతూ తమ ఆయుధాలను జమ్మి చెట్టు తొర్రలో దాచారట. ఉత్తర గోగ్రహణ సమయంలో అర్జునుడు తన గాండీవాన్ని జమ్మి చెట్టుమీద నుంచే తెచ్చుకున్నాడట. తమ కోర్కెలు నెరవేరాలని కోరుకునేవారు తమ గోత్ర నామాలతో శమీపూజ చేయించుకోవడం శ్రేయస్కరం. శమీ పాపాలను నశింపజేస్తుంది. శత్రువులను సంహరిస్తుంది. అంటే శత్రుపీడ లేకుండా చేస్తుంది.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా మాజీమంత్రి గురునాధ రావు జయంతి వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి దివంగత గుడివాడ గురునాధరావు 69వ జయంతి సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్సిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మనసారా భరత్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ అనకాపల్లి కశింకోట మండలంలో ఆ.ర్టీ.సీ కాంప్లెక్స్ వద్ద ఉన్న గుడివాడ గురునాధరావు విగ్రహం వద్ద పూలమాలవేసి అనంతరం అనకాపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గుడివాడ గురునాధరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాధరావు ప్రజల మనిషి అని ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి ప్రజా నాయకుడిగా ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, డాక్టర్ రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్,అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, కశింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, యువ నాయకులు మలసాల కుమార్ రాజా,కడిమిశెట్టి సతీష్, ఆళ్ల నాగేశ్వరరావు, పలక సత్యనారాయణ, 80 వ వార్డు ఇంచార్జ్ కే. యం. నాయుడు, 84వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ,యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు,నడిశెట్టి మధు,మున్నూరు శ్రీను, శ్రీధరాల మనోజ్,పిల్లా రాజు, పెంటకోట శ్రీను,కాంద్రేగుల రాము, బొండ శంకర్రావు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరకా సోమినాయుడు, పల్లెల సాయి కిరణ్, ఆకుల సంతోష్, దాడి కుమార్, వెంకట్రావు, చంటి, గొన్నాబత్తుల రమణా రావు, ప్రభాకర్,వెలుగుల కృష్ణ చైతన్య, కొండ్రపు సత్తిబాబు, కోన ఉమా, ఆళ్ల నరేంద్ర, కళ్యాణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి కి ఘనంగా లక్ష పసుపు కొమ్ముల అర్చన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం భాగంగా శుక్రవారం అమ్మవారు నవదుర్గలు దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారికి లక్ష పసుపు కొమ్ములతో అర్చన నిర్వహించారు. కూచిపూడి ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నా. ఉదయం బేడసేవ శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను అలరించింది.



ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు హక్కులు సాధన కోసం చలో ఢిల్లీ..

### పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవడమే లక్ష్యం - 16న రాష్ట్ర సమాచార శాఖ మంత్రితో ప్రత్యేక భేటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయస్థాయిలో త్వరలో ఢిల్లీలో జరగనున్న జర్నలిస్ట్ ల ప్రత్యేక సమావేశానికి నగరానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు నగర అధ్యక్షులు పి నారాయణ్ లు తెలిపారు. శుక్రవారం ఇక్కడ అక్కయ్య పాలెం వద్ద ఒక ప్రైవేటు హొటల్లో శుక్రవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గాలు ప్రత్యేకంగా సమావేశం అయ్యాయి..ఈ సందర్భంగా నవంబర్ లో ఢిల్లీ వేదిక గా ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్(డిజేయూ) ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వాటి పరిష్కారాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేకంగా ఆ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. డి జే యు అధ్యక్షులు ఎస్. కె.పాండే అధ్యక్షతన జరిగే ఈ సమావేశం లో పలు రాష్ట్రాల జర్నలిస్ట్ ల సంఘాల ప్రతినిధిలు పాల్గొంటారన్నారు. అలాగే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ ల సమస్యలపై ఈ నెల 16న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో విజయవాడ లో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు వీరు చెప్పారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ల ఫెడరేషన్ రాష్ట్ర కార్య వర్గం, జిల్లాల సంఘాల ప్రతినిధులు సమావేశం లో పాల్గొని మంత్రి దృష్టికి పెండింగ్ సమస్యలను తీసుకువెళ్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, అక్రిడేషన్లు సరళీకరణ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు, ప్రమాద బీమా పాలసీ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అన్ని కమిటీ ల్లో జర్నలిస్ట్ సంఘాలు కు ప్రాతినిధ్యము వంటి పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతామన్నారు. దసరా పర్వదినం సందర్భంగా కార్యవర్గాల సభ్యులు కు గంట్ల శ్రీను బాబు, నారాయణ చేతులు మీదుగా మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జాయింట్ సెక్రటరి గొడబ రాంబాబు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కె. శ్రీనివాస్ రావు, కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

## బీచ్ లో మృతదేహాన్ని పోలీసులకు అప్పచెప్పిన జీవీఎంసీ లైఫ్ గార్డ్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని అప్పు ఘర్ బీచ్ లో గుర్తుతెలియని మృతదేహాన్ని జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ వెలికి తీసి పోలీసులకు అప్పచెప్పారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి తెలిపారు.

శుక్రవారం విశాఖ అప్పు ఘర్ బీచ్ లో గుర్తు తెలియని మృతుదేహం నీటిలో తేలియాడుతుండగా తెల్లవారు జామున 6 గంటలకు పవన్ కుమార్ , బుజ్జి , నవీన్ అనే జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ గుర్తించి వెలికి తీసి పోలీసులకు అప్పచెప్పారని అదనపు కమిషనర్ తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ విశాఖ సుందర నగరంలో సముద్ర తీర అందాలను తిలకించేందుకు జీవీఎంసీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజల సందర్శనార్థమై కలిపిస్తోందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ లైఫ్ గార్డులను ఏర్పాటు చేసి నిత్యం నిఘా ఉంచినప్పటికీ కూడా ప్రజలు, విహార, తీర్థయాత్రికులు ఆట విడుపుగా స్నానాలకు సముద్రంలోకి వెళ్లి తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారన్నారు.

## ఒక అద్భుతమైన కథ

రాత్రి 11 గంటలకు. తాళం వేసిఉన్న ఇనుప ద్వారం బయట నుండి ఒక పిలుపు. ఎవరా అని వచ్చి చూశాను. గుమ్మం ముందు ఒక పెద్దాయన ఉన్నారు. చాలా దూరం వచ్చినట్లుగా నలిగిపోయిన బట్టలు చేతిలో చిన్న సంచి తో నిలబడి ఉన్నారు. అయన తన చేతిలోని చిన్న కాగితం లోకి చూస్తూ "ఆనంద్, నెంబర్ 8, యోగానంద వీధి ఇదే కదూ!" అని అడిగారు. "అవును నేనే ఆనంద్. ఇదే చిరునామా. మీరూ ..." అని అడిగాను. అయన చిన్నగా వణుకుతూ తడారి పోయిన తన పెదవులను నాలుక తో తడుపుకుంటూ "బాబూ! నేను మీ నాన్నగారి మిత్రుడిని. మీ ఊరినుండే వస్తున్నాను. నాన్నగారు మీకు ఈ ఉత్తరం ఇచ్చి మీ సాయం తీసుకోమన్నారు" ఉత్తరాన్ని చేతిలో పెట్టారు.

అయన ఆ ఉత్తరం ఇవ్వగానే "నాన్నగారా?" అంటూ ఆ ఉత్తరాన్ని తీసుకొని ఆత్రంగా చదివాను. అందులో "ప్రియమైన ఆనంద్! నీకు నా ఆశీర్వాదములు. ఈ ఉత్తరం తీసుకుని వచ్చిన వ్యక్తి నా స్నేహితుడు. పేరు రామయ్య. చాలా కష్టజీవి. కొద్ది రోజుల క్రితం ఈయన కొడుకు ఒక ఆక్సిడెంట్ లో చనిపోయాడు. నష్టపరిహారం కోసం తిరుగుతున్నాడు. అది వస్తే అయనకు, ఆయన భార్యకు రోజు గడవడానికి కాస్త తోడవుతుంది. ఆక్సిడెంట్ జరిగిన తరువాత పోలీస్ వారి విచారణలు, ట్రావెల్స్ వారు ఇస్తామని అన్న నష్టపరిహారపు పేపర్లు అన్ని సేకరించి నీకు పంపాను. డబ్బులు Head Office లో తీసుకోమన్నారు. ఆయనకు హైదరాబాద్ కొత్త. ఏమి తెలియదు. నువ్వు ఆయనకు సహాయం చేస్తావని నమ్ముతున్నాను. ఆరోగ్యం జాగ్రత్త. కుదిరినప్పుడు ఒక్కసారి ఊరికి రావాల్సిందిగా కోరుతూ మీ నాన్న" అని ఉంది.

నన్నే చూస్తూ నిలబడి ఉన్నారు రామయ్యగారు. ఒక్క నిమిషం అలోచించి ఆయనను లోనికి ఆహ్వానించాను. మంచి నీళ్ళు తెచ్చి ఇచ్చి "ఏమైనా తిన్నారా" అని అడిగాను. "లేదు బాబూ. ప్రయాణం అలస్యం కావడంతో నాతో పాటు తెచ్చుకున్న రెండు పళ్ళు మాత్రం తిన్నాన"ని చెప్పారు.

నాలుగు దోశలు వేసుకొచ్చి అందులో కొద్దిగా ఊరగాయ వేసి ఆయన చేతిలో పెట్టాను. "మీరు తింటూ ఉండండి" అని చెప్పి, ఆ గది బయటకు వచ్చి కొన్ని ఫోన్ లు చేసుకొని తిరిగి ఆయన దగ్గరకు వచ్చాను. నేను వచ్చి చూసే సరికి ఆయన దోశలు ఆరగించి, చేతిలో ఏవో పేపర్లు పట్టుకుని కూర్చున్నారు. నన్ను చూసి ఆ పేపర్ లు నా చేతిలో పెట్టారు. అందులో ఆక్సిడెంట్ లో చనిపోయిన వారి అబ్బాయి ఫోటో కూడా ఉంది. కుర్రాడు చాలా అందంగా ఉన్నాడు. సుమారు 22 సంవత్సరాల వయసు ఉంటుంది. నా కళ్ళలో నీళ్లు తిరిగాయి.

"ఇతడు నా ఒక్కగానొక్క కొడుకు. అంతకు ముందు పుట్టినవారు చిన్నతనం లోనే అనేక కారణాల వలన చనిపోయారు. ఇతడు మాత్రమే మాకు మిగిలాడు. పేరు మహేష్. కష్టపడి చదివించాను. బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించు కున్నాడు. మమ్మల్ని చూసుకుంటానని, కష్టాలన్నీ తీరపోతాయని చెప్పి ఉద్యోగంలో చేరాడు. ఆ రోజు రోడ్ దాటుతుండగా ఆక్సిడెంట్ జరిగింది. అక్కడికక్కడే చనిపోయాడు. నష్టపరిహారం తీసుకోవడం ఇష్టం లేక బిడ్డ పైన వచ్చిన పైకం వద్దనుకున్నాము. కానీ రోజు రోజుకీ నాలో శక్తి తగ్గిపోతోంది. నా భార్య ఆరోగ్యం బాగా లేదు. మీ నాన్నగారి బలవంతం మీద ఇప్పుడు వచ్చాను. నా కొడుకు సహాయం చేస్తారని చెప్పి ఈ ఉత్తరం ఇచ్చి పంపారు మీ నాన్నగారు" అని ముగించారాయన.

"సరే పొద్దు పోయింది, పడుకోండి" అని చెప్పి నేను కూడా నిదురపోయాడు

పొద్దున లేచి స్నానాదికాలు ముగించుకుని, కాఫీ తాగి ఇద్దరం బయల్దేరాము. దారిలో టిఫిన్ ముగించుకుని ఆయన తీసుకొచ్చిన పేపర్ల లోని అడ్రెస్ ప్రకారం ఆ ఆఫీస్ కు చేరుకున్నాము. "ఆనంద్! ఇక నేను చూసుకుంటాను. నువ్వు ఆఫీస్ వెళ్ళు బాబు" అన్నారాయన. "పర్లేదండి. నేను లీవ్ పెట్టాను" అన్నాను. దగ్గరుండి ఆ నష్టపరిహారం ఇప్పించాను. చాలా థాంక్స్ బాబూ! నేను ఊరికి బయల్దేరుతాను. మా ఆవిడ ఒక్కతే ఉంటుంది ఇంట్లో" అని చెప్పి తిరుగు ప్రయాణానికి సిద్ధం అయ్యారు రామయ్య గారు. "రండి, నేను మిమ్మల్ని బస్సు ఎక్కించి వెళ్తా" అని చెప్పి, టిక్కెట్ తీసి ఇచ్చి, ఇప్పుడే వస్తానని వెళ్లి దారిలో తినడానికి పళ్ళు అవి తెచ్చి రామయ్య చేతిలో పెట్టాను.

ఆయన సంతోషంగా "ఆనంద్ బాబూ! నాకోసం సెలవు పెట్టుకొని, చాలా సాయం చేశావు. ఊరు వెళ్ళగానే మీ నాన్నకు అన్ని విషయాలు చెప్పాలి. కృతజ్ఞతలు తెలియచేయాలి అన్నాడు.

అప్పుడు నేను నవ్వుతూ రామయ్య గారి చేతులు పట్టుకుని "నేను మీ స్నేహితుడి కొడుకు ఆనంద్ ని కాదండీ. నా పేరు అరవింద్. మీరు వెళ్లవలసిన చిరునామా మారి నా దగ్గరకు వచ్చారు. ఆ చిరునామ ఇంటికి వెళ్లాలంటే అంత రాత్రిపూట 10 km ప్రయాణం చేయాలి. మీరేమో అలసిపోయి ఉన్నారు. అందుకే నేను నిజం చెప్పలేదు. మీరు తెచ్చిన లెటర్ లో ఫోన్ నెంబర్ ఉండడంతో వారికి ఫోన్ చేశాను. ఆ ఆనంద్ ఏదో పని మీద వేరే ఊరు వెళ్లారట. ఆ మిత్రుడికి విషయం చెప్పాను. అయన చాల బాధ పడ్డారు, నేను దగ్గరుండి చూసుకుంటానని చెప్పడంతో కాస్త కుదుట పడ్డారు. మీకు జరిగిన నష్టం నేను తీర్చలేనిది. కానీ ఏదో నాకు చేతనైన సహాయం చెయ్యాలనిపించింది. నాకు ఆ తృప్తి చాలండి" అన్నాను. బస్సు కదలడంతో ఒక్కసారి రామయ్యగారు తన కన్నీటితో నా చేతులను తడిపేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. "నువ్వు బాగుండాలి బాబు" అని ఆశీర్వదించారు. ఆ మాటే చాలనుకున్నాను నేను. పదిహేను సంవత్సరాల క్రితం మా నాన్నగారు చనిపోయారు. ఇప్పుడు ఈ రామయ్య గారిని చూస్తూ ఉంటే ఆయన ముఖం లో మా నాన్నగారు కనిపించారు.

ఆకాశంలోకి చూశాను. అక్కడే ఎక్కడో ఉండి ఉంటారు మానాన్న. "నాన్నా! నా అభివృద్ధి చూడడానికి ఈ రూపంలో వచ్చావా నువ్వు! ఒక ఉత్తరం తీసుకువచ్చి నాకు చూపి నేను సాయం చేస్తానో లేదో అని పరీక్షించావా? మీ వంటి ఉత్తమమైన తండ్రికి కొడుకుగా నా కర్తవ్యాన్ని నిర్వర్తించాను నాన్నా! మీకు సంతోషమేనా నాన్నా!" అంటూ ఆనంద బాష్పాలు రాల్చాను.

"సాయం చెయ్యడానికి మనసు ఉంటే చాలు. మిగిలినవన్నీ దానికి తోడుగా నిలబడతాయి

# డెంగ్యూ జ్వరంతో బాధ పడుతుంటే తీసుకోవాలసిన ఆహారాలు



ప్రస్తుతం చాలా మంది డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపిస్తుంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో, పిల్లల నుండి పెద్దల వరకు ఈ డెంగ్యూ బారిన పడి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.

చికిత్స చేయకుండా వదిలేస్తే, డెంగ్యూ జ్వరం తీవ్రమౌతుంది మరియు ప్రాణాంతకం కూడా కావచ్చు. డెంగ్యూ జ్వరం ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు ఎర్ర రక్త కణాలను వేగంగా నాశనం చేస్తుంది.

ఫలితంగా శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను చేరవేసే ప్రొటీన్ అయిన హిమోగ్లోబిన్ బాగా తగ్గిపోయి హిమోగ్లోబిన్ లోపం ఏర్పడి రక్తహీనతకు కారణమవుతుంది. డెంగ్యూ వ్యాధిగ్రస్తులు రక్త హీనతకు గురైతే, పరిస్థితి మరింత దిగజారుతుంది.

కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడేవారు శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకోసం కొన్ని ఆహారాలు తీసుకోవాలి. ఈ విధంగా సేవించినప్పుడు, ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గదు మరియు డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. అలాంటి ఆహారాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

**1. ఐరన్ రిచ్ ఫుడ్స్:** డెంగ్యూ జ్వర పీడితులు ముందుగా ఐరన్ అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను తీసుకోవాలి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఇనుము చాలా ముఖ్యమైన పోషకం. మాంసం, చేపలు, బీన్స్, ఆకుకూరలు, పప్పులు, ఖర్జూరం మొదలైన వాటిలో ఈ ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ రకమైన ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

**2. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు:** విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఆహారాలు డెంగ్యూ నుండి త్వరగా బయటపడటానికి సహాయపడతాయి. ఎందుకంటే విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్లను వేగంగా ఎదుర్కోవడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి విటమిన్ సి పుష్కలంగా ఉండే సిట్రస్ ఫ్రూట్స్, కివీ, బెర్రీలు, బ్రకోలీ, టొమాటోలు మొదలైన వాటిని ఎక్కువగా తీసుకోవాలి.

**3. ఫోలేట్ అధికంగా ఉండే ఆహారాలు:** ఫోలేట్ డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది కూడా విటమిన్ ఫోలేట్ ఎర్ర రక్త కణాలు మరియు తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకం.

అదనంగా, ఫోలేట్ రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది మరియు వేగంగా నయం చేయడంలో సహాయపడుతుంది. ఈ ఫోలేట్ పోషకం ఆకుకూరలు, బీన్స్ మరియు చిక్కుళ్ళలో కనిపిస్తుంది. కాబట్టి డెంగ్యూ వ్యాధిగ్రస్తులు ఈ రకమైన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి.

**4. విటమిన్ 12 ఆహారాలు** : డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి విటమిన్ బి 12 సమృద్ధిగా ఉండే ఆహారాలు ముఖ్యమైన పోషకాలు. ఇది సంశ్లేషణ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మరియు నరాల పనితీరులో కూడా సహాయపడుతుంది.

ఈ విటమిన్ బి12 పోషకం మాంసం, పౌల్ట్రీ, చేపలు మరియు పాల ఉత్పత్తులలో లభిస్తుంది. కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడేవారు త్వరగా కోలుకోవడానికి రోజూ ఈ రకమైన ఆహారం తీసుకోవాలి.

**5. ప్రోటీన్ ఆహారాలు** : కండరాల బలం మరియు పెరుగుదలకు ప్రొటీన్ చాలా ముఖ్యమైన పోషకం అని మనందరికీ తెలుసు. డెంగ్యూ జ్వరం సోకితే కండరాల కణజాలం బాగా దెబ్బతింటుంది. అందువల్ల, కండరాల కణజాలంలో గాయాలను సరిచేయడానికి మరియు దాని బలాన్ని కాపాడుకోవడానికి ప్రొటీన్ చాలా అవసరం.

అదనంగా, ప్రోటీన్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. కాబట్టి మాంసాహారం, చికెన్, చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులు, బీన్స్, పప్పులు, నట్స్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకుంటే డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవచ్చు.

**6. తృణధాన్యాలు** : డెంగ్యూ జ్వరం నుండి త్వరగా కోలుకోవడానికి తినవలసిన మరో ముఖ్యమైన ఆహారం తృణధాన్యాలు. ఈ తృణధాన్యాలు ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు మరియు కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి.

ఇందులోని పీచు మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని ఎక్కువ కాలం నిలబెట్టడానికి సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కాబట్టి డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నప్పుడు, చేతితో వండిన అన్నం, మిల్లెట్, ఓట్స్, తృణధాన్యాల రొట్టె మొదలైన వాటిని ఆహారంలో చేర్చుకోండి.

# థైరాయిడ్ సమస్యకు పరిష్కారముందా



ఆధునిక జీవన విధానంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యల్లో అతి ముఖ్యమైంది థైరాయిడ్. థైరాయిడ్ కారణంగా చాలారకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఎందుకంటే శరీరంలోని వివిధ రకాల పనుల్ని నియంత్రించేది థైరాయిడ్ నే. అందుకే థైరాయడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

మనిషి శరీరంలో అంతర్గతంగా ఏదైనా సమస్య తలెత్తిందంటే అది ఏదో ఒక రూపంలో బయటపడుతుంటుంది. అంటే తరచూ మనకు ఎదురయ్యే జ్వరాలు, వివిధ రకాల నొప్పులు, అలసట, నీరసం వంటివి సాధారణంగా వచ్చేవి కావు. శరీరంలో అంతర్గతంగా సమస్య తలెత్తితే కన్పించే లక్షణాలే. ఆ లక్షణాల్ని బట్టి సమస్య ఏంటనేది గుర్తించగలిగితే సకాలంలో చికిత్స సాధ్యమౌతుంది. అదే విధంగా థైరాయిడ్ సమస్యను కూడా సకాలంలో గుర్తించగలగాలి. థైరాయిడ్ అనేది ఓ గ్రంధి. మనిషి శరీరంలో మెడ భాగంలో లోపల సీతాకోకచిలుక ఆకారంలో ఉంటుంది. మనిషి శరీరానికి అవసరమైన హార్మోన్ల విడుదల ఈ గ్రంథి చేసే పని. ఈ గ్రంథిలో సమస్య ఏర్పడితే హార్మోన్ల విడుదలపై ప్రభావం పడి..వివిధ రకాల సమస్యలు ఏర్పడతాయి.

సాధారణంగా థైరాయిడ్ సమస్య ఉంటే శరీరం పనితీరు కూడా ప్రభావితమౌతుంది. ఆహారపు అలవాట్లను క్రమబద్ధీకరించుకుంటే థైరాయిడ్ గ్రంథిలో తలెత్తే సమస్యను సరిచేయవచ్చు. అంటే థైరాయిడ్ సమస్యను దూరం చేయవచ్చు. థైరాయిడ్ సమస్య నుంచి గట్టెక్కేందుకు ఏయే పదార్ధాలు తీసుకోవాలో, ఏవి తీసుకోకూడదో తెలుసుకుందాం..

**యాపిల్‌లో ఉండే పేక్టిన్ అనే ఫైబర్** థైరాయిడ్ హార్మోన్‌ను సమతుల్యం చేయడంలో దోహదపడుతుంది. రోజూ యాపిల్ తినడం వల్ల థైరాయిడ్ సమస్య తగ్గుతుంది. థైరాయిడ్ సమస్యకు చెక్ చెప్పాలంటే మరో అద్భుతమైన ఆహారం బ్రౌన్ రైస్. ఇందులో ఆరోగ్యానికి అవసరమైన సెలేనియం, జింక్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి.

డ్రై ఫ్రూట్స్ కూడా థైరాయిడ్ సమస్యకు మంచి పరిష్కారం. బాదం, వాల్ నట్స్, బ్రెజిల్ నట్స్ వంటివి వారంలో కనీసం 4-5 సార్లు తీసుకుంటే థైరాయిడ్ వంటి సమస్యల్ని దూరం చేయవచ్చు. పెరుగులో ఉండే ప్రో బయోటిక్స్ ప్రేవుల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అదే సమయంలో థైరాయిడ్ సమస్యను నియంత్రించడంలో ఉపయోగపడతాయి.

**ఏవి తినకూడదు** : కాలిఫ్లవర్, బ్రోకలి, అరటి వంటి క్రూసిఫెరోస్ కూరగాయలకు థైరాయిడ్ రోగులు దూరంగా ఉండాలి. ఇవి థైరాయిడ్ సమస్యను మరింత పెంచుతాయి. అందుకే మీ డైట్‌లో ఇవి లేకుండా చూసుకోవాలి. గ్లూటెన్ అనేది థైరాయిడ్ సమస్యను పెంచుతుంది. అందుకే గ్లూటెన్ ఉండే పదార్ధాలను డైట్‌కు దూరంగా ఉంచడం మంచిది. రోజూ నిర్ణీత సమయంలో వ్యాయామం చేయడమే కాకుండా ఒత్తిడి లేని జీవనశైలిని అలవర్చుకోవాలి.

# ఈ ఆకులు మీ డైట్‌లో చేర్చుకుంటే బీపీ కంట్రోల్‌లో ఉంటుంది



చామదుంపను చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ దుంపతో పులుసు, వేపుడు, కూర చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. చామదుంప టేస్ట్‌గా ఉండటమే కాదు.. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. చామాకులు కూడా చామదుంపకు ఏమాత్రం తీసిపోవని నిపుణులు అంటున్నారు. ఈ ఆకులలో విటమిన్లు ఎ, సి, బి- కాంప్లెక్స్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఒమేగా-3- ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పెద్ద.. పెద్ద ఆకులలో బీటా కెరోటిన్, ఫ్లెవనాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. చామాకులతోనూ చాలా రకాల వంటలు తయారు చేయవచ్చు. చామాకు బడీలు, పాట్లాలు.. ఇలా రకరకాల చేస్తూ ఉంటారు. చామాకు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంచుతుంది..** హైపర్‌టెన్షన్ పేషెంట్స్ చామాకులు తింటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. హై బీపీ ఉన్నవారు తప్పనిసరిగా వారి డైట్‌లో చామాకులను చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.?

**రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది..** అనారోగ్యాలతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందడానికి రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా ఉండటం చాలా ముఖ్యం. చామాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడుతుంది. చామాకు ఆహారంలో చేర్చుకుంటే.. అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.

**చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది..** చామాకులలో పోషకాలు నిండి ఉంటాయి. వీటిలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఫైబర్, మెథియోనిన్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి.

**కళ్లకు మంచిది..** చామాకుల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది. మీ డైట్‌లో ఈ ఆకుల చేర్చుకుంటే.. మయోపియా, కంటిశుక్లం వంటి కంటి సమస్యలను నివారించవచ్చు.

**బరువు తగ్గుతారు..** చామాకులు బరువు తగ్గడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చామాకులల్లో అధిక మొత్తంలో ప్రొటీన్, తక్కువ మొత్తంలో కొవ్వు ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఆహారంలో కచ్చితంగా ఈ ఆకులు చేర్చుకోండి. చామాకుల్లో కాల్షియం, పొటాషియం కూడా అధికంగా ఉంటాయి. కాల్షియం ఎముకలు, దంతాలను ధృఢంగా ఉంటుతుంది, పొటాషియం గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

**ఎర్ర రక్తకణాల ఏర్పాటుకు సహాయపడుతుంది..** అనిమియాతో బాధపడే వ్యక్తులకు ఈ ఆకులు ఔషధంతో సమానం. చామాకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది.

# మధుమేహం బాధితులకు ఈ నాలుగు విషపూరితం




డయాబెటిస్‌లో ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఆహారాన్ని నియంత్రించుకోకపోతే, రక్తంలో చక్కెర స్థాయి ఆకాశానికి చేరుకుంటుంది. రక్తంలో చక్కెర పెరుగుదల అనేది ఇన్సులిన్ తక్కువ ఉత్పత్తికి కారణమయ్యే వ్యాధి. ప్యాంక్రియాస్ శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే ఒక అవయవం. ప్యాంక్రియాస్ కడుపు ఎడమ వైపున ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే జీర్ణ ఎంజైములు , హార్మోన్లను విడుదల చేస్తుంది.

మధుమేహం అదుపులో ఉండాలంటే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఆహారంలో, మనం తినేటప్పుడు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకునే వాటిపై శ్రద్ధ చూపుతాము, అయితే తిన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచే ఆహారాలను పూర్తిగా విస్మరిస్తాము.

డయాబెటిస్ కోచ్ డాక్టర్లు అందించిన సమాచారంతో.. కూరగాయల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, అయితే కొన్ని కూరగాయలు బ్లడ్ షుగర్ రోగులకు కాదని అన్నారు. కొన్ని కూరగాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర వ్యాధిగ్రస్తుల షుగర్ వేగంగా పెరుగుతుంది, కాబట్టి వాటిని నివారించడం చాలా ముఖ్యం. మధుమేహం నియంత్రణలో ఉండాలంటే ఏ కూరగాయలకు దూరంగా ఉండాలో నిపుణుల ద్వారా తెలుసుకుందాం.

**బంగాళదుంపలకు దూరంగా ఉండండి:** రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటే, మధుమేహ రోగులు బంగాళాదుంపలను తినకూడదు. బంగాళదుంపల గ్లైసెమిక్ సూచిక 70 నుండి 90 మధ్య ఉంటుంది, ఇది చాలా ఎక్కువ. ఇది రక్తంలో చక్కెరను పెంచడంలో ప్రభావవంతమైన కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటుంది. 100 గ్రాముల బంగాళాదుంపలో 30 గ్రాముల కార్బోహైడ్రేట్, 2 గ్రాముల ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. మీరు బంగాళాదుంపలను ఏ విధంగా తీసుకున్నా, మీ రక్తంలో చక్కెర ఖచ్చితంగా పెరుగుతుంది.

**కూరగాయల రసం మానుకోండి:** కొంతమంది కూరగాయల రసం తీసుకుంటారు. మీరు క్యారెట్ జ్యూస్ తాగితే మీ అలవాటు మార్చుకోండి. క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయని మీకు తెలుసు. ఈ జ్యూస్‌లలో ఫైబర్ ఉండదు, కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల మీ బ్లడ్ షుగర్ వేగంగా పెరుగుతుంది.

**మొక్కజొన్నను అస్సలు తినకండి:** మొక్కజొన్న అని కూడా పిలుస్తాము. మొక్కజొన్న గ్లైసెమిక్ సూచిక 55, ఇది మీడియం కేటగిరీలో వస్తుంది, అయితే ఇందులో అధిక కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నవారు మొక్కజొన్నను నిర్లక్ష్యం చేయాలి. దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది.

**యాలకులు నివారించండి..** పండ్ల చాట్ రూపంలో తీసుకుంటారు. యాలకులు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. యాలకులు గ్లైసెమిక్ ఇండెక్స్ సుమారు 65, కార్బోహైడ్రేట్లలో సమృద్ధిగా ఉంటుంది, ఇది వేగంగా చక్కెర వచ్చేలా చేస్తుంది.

# ప్రతి రోజూ ఉదయాన్నే ఈ యోగాసనాలు చేస్తే చాలు



అయితే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకుంటే గుండెను కాపాడుకోవచ్చు. ఇలా చేయడం వల్ల శరీర ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. ఇందులో భాగంగానే ప్రతి రోజూ కొన్ని రకాల యోగాసనాలు చేయాలి. ఆయా ఆసనాల కారణంగా గుండె పనితీరు మెరుగుపడి, ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. ఇంతకీ ఆ ఆసనాలు ఏమిటంటే..?

**భుజంగాసనం:** గుండె ఆరోగ్యాన్ని కాపాడే ఆసనాల్లో భుజంగాసనం ప్రముఖమైనది. దీన్ని కోబ్రా భంగిమ అని కూడా అంటారు. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉండటమే కాక శరీరంలో ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ఇంకా వెన్నునొప్పి నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

**తడసనా:** ప్రతిరోజూ ఉదయం తడసనా చేయడం వల్ల మీ హృదయ స్పందన మెరుగుపడుతుంది, అలాగే రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. ఈ యోగాసనం గుండె వైఫల్యంతో బాధపడే వారి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**వృక్షాసనం:** ఉదయం లేవగానే వృక్షాసనం వేయడం వల్ల మన శరీరానికి స్థిరత్వం, సమతుల్యత లభిస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శరీరానికి మరెన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

**వీరభద్రాసనం**: గుండెకు మేలు చేసే మరో ఆసనం వీరభద్రాసనం. దీనిని యోధుల భంగిమ అని కూడా అంటారు. ఈ ఆసనం చేస్తున్నప్పుడు, కాళ్ల మధ్య ఖాళీని ఏర్పరుచుకుంటూ నేలపై నిలబడి యోగా చేస్తారు. ఈ యోగాసనం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో చాలా సహాయపడుతుంది.

# ప్రతి రోజు ఉదయం నానబెట్టిన వేరుశెనగలు తినండి



మీ రోజు మొలకలు లేదా మరేదైనా పోషకమైన ఆహారంతో ప్రారంభమైతే, నానబెట్టిన వేరుశెనగలను అందులో చేర్చండి. చాలా మంది ఉదయం ప్రారంభంలో నానబెట్టిన బాదం, ఎండుద్రాక్ష లేదా అత్తి పండ్లను కూడా చేర్చుకుంటారు. నానబెట్టిన వేరుశెనగలో ఇలాంటి ఎన్నో పోషక గుణాలు కూడా ఉన్నాయి. సరైన సమయంలో, సరైన పరిమాణంలో తినడం ద్వారా, మీరు అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వేరుశెనగ ఫైబర్ అధికంగా ఉండే ఆహారం. దీన్ని తినడం వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. వేరుశెనగలను నానబెట్టడం ద్వారా, వాటి పై తొక్క కూడా నీటిని బాగా పీల్చుకుంటుంది. ఈ తొక్క సరైన రక్త ప్రసరణను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఈ తొక్క వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. దీని కారణంగా, శరీరం జీవక్రియ రేటు కూడా చాలా బాగా ఉంటుంది.

**వెన్నునొప్పి నుండి ఉపశమనం..** వెన్నునొప్పితో బాధపడేవారు నానబెట్టిన శనగపప్పును బెల్లం కలిపి తినాలి. ఇది రోజంతా కూర్చోవడం వల్ల వచ్చే వెన్నునొప్పి నుండి ఉపశమనం పొందుతుంది.

**జ్ఞాపకశక్తి, కళ్ళు కోసం:** తడి వేరుశెనగ జ్ఞాపకశక్తిని కూడా మెరుగుపరుస్తుంది. ఇది కాకుండా, కంటి చూపు బలహీనంగా ఉన్నవారు లేదా వారి కళ్లపై ఎక్కువ ఒత్తిడి ఉన్నవారు కూడా నానబెట్టిన వేరుశెనగలను మంచి పరిమాణంలో తినాలి. ఈ వేరుశెనగ జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది. దృష్టిని క్లియర్ చేస్తుంది.

**దగ్గులో కూడా మేలు..** ఈ రోజుల్లో, వైరల్ సమస్యల వల్ల వచ్చే దగ్గు మిమ్మల్ని చాలా కాలం పాటు ఇబ్బంది పెడుతోంది. ఈ దగ్గు నుంచి ఉపశమనం పొందాలంటే తడి వేరుశెనగ తినాలి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్ త్వరగా నయమవుతుంది.

**గ్యాస్ లేదా ఆమ్లత్వం విషయంలో..** ఎసిడిటీ, గ్యాస్‌తో బాధపడేవారు నానబెట్టిన వేరుశెనగను తింటే ఉపశమనం లభిస్తుంది. ఈ వేరుశెనగలో మాంగనీస్, కాపర్, పొటాషియం, ఐరన్, కాల్షియం, సెలీనియం కూడా పుష్కలంగా ఉన్నాయి. ఖాళీ కడుపుతో తింటే గ్యాస్ నుంచి ఉపశమనం పొందవచ్చు.

# బక్కపలచగా వున్నవారు పాలలో తేనె వేసుకుని సేవిస్తే?



తేనె. తేనె తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఐతే చాలామంది తేనెను తీసుకుంటారు కానీ దాన్ని ఎలా వుపయోగించాలో తెలియదు. తేనెను తీసుకోవడానికి సరైన మార్గం ఏమిటో తెలుసుకుందాము. తేనెను సేవించడానికి ఉత్తమ సమయం ఉదయం వేళ. అలసటగా అనిపించినప్పుడల్లా తేనెను సేవించవచ్చు. ఐతే మోతాదుకి మించి సేవించరాదు.

ఊబకాయంతో ఉన్నట్లయితే, గోరువెచ్చని నీటితో తేనెను తీసుకోవచ్చు. కఫం, బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల విషయంలో తేనెను తీసుకుంటే ఫలితం వుంటుంది. ఎలాంటి అలర్జీ వచ్చినా కూడా తేనెను తీసుకోవచ్చు. సన్నగా వున్నవారు ఒళ్లు చేయడానికి పాలలో తేనె కలుపుకుని సేవించాలి. నిద్రలేమితో బాధపడుతుంటే, ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒక చెంచా తేనె సేవిస్తే చాలు.

# లక్ష్మీదేవి పేట లో వెంచేసియున్న కనకదుర్గమ్మను దర్శించుకున్న రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక లక్ష్మీదేవి పేటలో వెంచేసి యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం నందు ఆలయ వ్యవస్థాపకులు గొర్లి రాము, ఏపూరి రమేష్ అధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి . ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా గటాలు, అలాగే రథంపై అమ్మవారు ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా 8వ రోజు శ్రీ కనకదుర్గమ్మ వారు శ్రీ దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాప్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి, సమూహక పూజలు,సహస్రణామ కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి అధిక సంఖ్యలో భవానిలు భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలు పొందియున్నారు.అదేవిధంగా నవరాత్రి మహెూత్సవంలో భాగంగా విగ్రహ దాతలు కొణతాల వాసు, దొడ్డి రాము,ముప్పన లింగేశ్వరరావు ఇంటి వద్ద నుండి సారి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు.

అదేవిధంగా దేవి నవరాత్రి మహెూత్సవంలో భాగంగా మహిళలతో భారీ ఎత్తున ఘటాల ఊరేగింపు, తాడుపెద్ది సేవా తప్పెడ గుళ్ళు కోలాటం నృత్యాలతో అమ్మవారిని రథంపై లక్ష్మీదేవి పేట పురవీధుల్లో అత్యంత ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ముప్పన లింగేశ్వర రావు,దొడ్డి రాము, కొణతాల వాసు, ఉత్సవ కమిటీ రాయవరపు జోగిరాజు, నందా బంగారాజు, పోలమర శెట్టి విజయకుమార్, పెంటకోట సతీష్ కుమార్ ,టెంకాల నాయుడు లోకేష్, చందక సంతోష్,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, లక్ష్మీదేవి పేట గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో భవానీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా తీసిన సినిమా ' మా నాన్న సూపర్ హీరో '



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సుధీర్ బాబు హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మా నాన్న సూపర్ హీరో' తో అలరించబోతున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కాం ఎంటర్టైన్మెంట్తో కలిసి వీ సెల్యులాయిడ్స్ బ్యానర్పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఆర్ణ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో సాయి చంద్, సాయాజీ షిండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీమియర్ షో ద్వారకా నగర్ లో గల సంఘం థియేటర్లో ప్రదర్శించారు. ప్రేక్షకులతో కలిసి హీరో సుదీర్ బాబు సినిమా తిలకించారు. ఈ సందర్భంగా హీరో సుధీర్ బాబు సినిమా విశేషాలని ప్రేక్షకులతో పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇద్దరు తండ్రులు- ఒక కొడుకు చుట్టూ తిరిగే కథ ఇది అన్నారు. తండ్రిని చూసుకోవడానికి కొడుకు పడే తపన లో చాలా కొత్త సిచువేషన్స్ ఇంట్రెస్టింగ్ గా క్రియేట్ అయ్యాయి. ఫాదర్ సన్ ఎమోషన్ ఆల్రెడీ ఉంది. అది జనాలకి గుర్తు చేస్తే చాలు. నాన్నని ప్రేమిస్తున్న కథ చెబుతున్నప్పుడు ఎక్స్ప్లెయిన్ చేయాల్సిన అవసరం లేదు. క్యారెక్టర్స్, కాన్ఫ్లిక్ట్ ఫస్ట్ లోనే ఎస్టాబ్లిష్ అవుతాయి. దీన్ని ఇద్దరు ఫాదర్స్, ఒక కొడుకు మధ్య నడిచే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని చెప్పొచ్చు. ఇది యూనివర్సల్ పాయింట్. తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుందని నమ్ముతున్నాను. తాను సుపర్ స్టార్ కృష్ణ ను ఈనాడు ఏమి కోరలేదు అని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ సినిమాని హిట్ చెయ్యాలి అని కృష్ణ, దేవుణ్ణి కోరుకుంటున్నాను అన్నారు. ఇది నిజాయితీ గా తీసిన సినిమా అన్నారు. హీరోయిన్ ఎక్సపో జింగ్, ఐటెం సాంగ్ తో కోట్లు ఖర్చు చేసి కొట్టే హిట్ కన్నా, అవేమీ లేకుండా హిట్ కొట్టడంలో కిక్ వుంటుంది అన్నారు. ప్రేక్షకు లు ఇంటికెళ్ళి అమ్మా నాన్నలు ను హగ్ చేసుకోవాలి అని కోరారు. ఈ సినిమాలో భావోద్వేగాలతో కూడిన సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి అన్నారు. ఐ లవ్ యూ అంటూ ప్రేక్షకులను ఆయన ఉర్రూతలూగించా రు. ఈ సందర్భంగా ఆయన హీరో కృష్ణ సీనియర్ అభిమానులను హగ్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హీరో కృష్ణ, మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు. పలువురు అభిమానులు ఆయనతో ఫోటోలు దిగారు.

# ఘనంగా గుడివాడ గురునాథరావు 69వ జయంతి వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం మాజీ మంత్రివర్యులు గుడివాడ గురునాధ రావు 69వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఉన్న విగ్రహం వద్ద జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ గారు ముఖ్య అతిథిగా పాల్గొని గురునాథ రావు విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు అనంతరం కేక్ కటింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి , శాసనమండ సభ్యులు కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు తైనాల విజయ్ కుమార్ ,తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, పార్టీ కార్యాలయం ఇన్ ఛార్జ్ రవి రెడ్డి, నియోజకవర్గ పరిశీలికులు బాణాల శ్రీనివాసరావు, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్లే విజయ్ చంద్ర, రాష్ట్ర అనుబంధ విభాగాల ఉపాధ్యక్షులు ద్రోణ%శీ%రాజు శ్రీవాత్సవ్, కాళిదాస్ రెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, పార్టీ ముఖ్య నాయకులు బొడ్డేటి ప్రసాద్, డాక్టర్ జహీర్ అహ్మద్, చెన్న దాస్ , చిక్కాల రామారావు, %్గుజ% దొండ రాంబాబు, కార్పొరేటర్లు రేయ్ వెంకటరమణ, బిపిన్ కుమార్ జైన్, పివి సురేష్, మహమ్మద్ ఇమ్రాన్, కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, ఎండి షరీఫ్, జోన్ల ఇన్చార్జిలు అల్లంపల్లి రాజాబాబు, బలిరెడ్డి పద్మావతి, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బోని శివరామకృష్ణ, బొండా ఉమామహేశ్వరరావు, రాయిపురెడ్డి అనిల్, పార్టీ నాయకులు జీలకర్ర నాగేంద్ర, పల్లా దుర్గ, దొడ్డి కిరణ్, బాబు ఆనంద్, పాత్రుడు, పి.వి. నారాయణ, కనక రెడ్డి, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనకదుర్గ

**ఓంకార పంజర శికీ మునవిష దుద్యాన కేళికల కంఠీమ్ !**
**ఆగమ విపిన మయూరీ మర్యామంతర్విభావ యే గౌరమ్ !!**

**భక్త్యాస్నాత్యాత్ర మల్లీశం దుర్గం దుర్గారి నాశినీం**
**ద ృష్ట్యా పాపాత్ ప్రముచ్యేత్ దేవలోకే వసేత్సాదా!!**

క ృష్ణానదీ తీరంలో విజయవాడలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వేంచేసి వున్న కనక దుర్గామాత స్వయంభువు. ఈ ఆలయంలో శ్రీచక్రం వుంది. ఈ చక్రానికి అగస్త్యుల వారు తమ తపః ఫలాన్ని ధారపోశారని చెబుతారు. దుర్గామాత మొదట్లో రౌద్రరూపంలో వుండేదని, ఆదిశంకరులు విచ్చేసి శ్రీ చక్రంలోని రౌద్రబీజాలు తొలగించిన పిదప దుర్గామాత శాంతమూర్తి ఆయి తనను దర్శించే భక్తులు కోరికలు నేరవేరుస్తునదని చెబుతారు. కనకదుర్గా క్షేత్రమహత్యాన్ని తెలిపే పురాణ గాథలు ..

**ఇంద్రకీలాద్రి కథ :-**

ఈ కనకదుర్గామాత ఇంద్రకీలాద్రిపై స్థిరనివాసం ఏర్పరచుకొని భక్తులను ఈడేరుస్తోంది. కనకదుర్గామాత ఇంద్రకీలాద్రిపై వెలసి వుండడానికి ఒక కథ వుంది. దుర్గామాత ఆలయం వున్న కొండను ఇంద్రకీలాద్రి అంటారు. ఈ పర్వతాన్ని అధిష్టించినవాడు ఇంద్రకీలుడు అనే యక్షుడు.

అతను పూర్వకాలంలో ప్రతిరోజు కృష్ణవేణి నదిలో స్నానం చేస్తూ నదికి ఉత్తర భాగంలో తపస్సు చేసుకుంటూ వుండేవాడు. అతని తపస్సుకు మెచ్చి పార్వతీపరమేశ్వరులు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నారు. పార్వతీపరమేశ్వరులకు తానుఆసనం అయ్యే భాగ్యం ప్రసాదించ వలసింది గాఇంద్రకీలుడు వరం కోరాడు. అతని కోరిక తీర్చడానికి మహిషాసుర సంహారానంతరం కనకదుర్గామాత ఇంద్రకీల పర్వతం మీద ఆవిర్భవించింది. ఇక్కడ దుర్గ ఎనిమిది బాహువుల్లో ఎనిమిది ఆయుధాలు కలుగి, సింహాన్ని అధిష్టించి మహిషాసురుని శూలంతో పొడుస్తూ కనిపిస్తుంది.

అరి, శంఖ, కేత, శూల, పాశ, అంకాశ, మౌర్వి, శౌనకాలనేవి దుర్గాదేవి బాహువుల్లోను ధరించే ఎనిమిది ఆయుధాలు, ఈ దేవీమూర్తికి ఎడమభాగంలో శ్రీ చక్రం స్థాపించబడి వుంది. ఆ శ్రీ చక్రానికి పక్కన గణపతి దేవతామూర్తి వుంది, ఆలయంలో జరిగే పూజలన్నీ శ్రీ చక్రానికి జరుగుతాయి. ఆ దేవీమూర్తికి గల మకరతోరణంపై నవదుర్గల విగ్రహాలు చెక్కబడి వున్నాయి. శ్రీశైల, బ్రహ్మచారిణీ, చండ, మష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మణిగౌరి, సిద్ధి అనేవి నవదుర్గల పేర్లు.

**మహిషాసుర సంహారం :-**

పూర్వకాలంలో దనువు పుత్రులైన రంభకరంభులనే వారు సంతానంకోసం ఈశ్వరుని గూర్చి ఘోరతపస్సు చేశారు. కరంభుడు నీటిలోను, రంభుడు చెట్టుపైన కూర్చుని తపస్సు చేస్తుండగా ఇంద్రుడు మొసలి రూపంలో వచ్చి కరంభుని సంహరించాడు. సోదరుని మృతికి విచారగ్రస్తుడైన రంభుడు తన తల నరుక్కొని పరమేశ్వరుడికి అర్పించడానికి సమకట్టాడు. అప్పుడు శంకరుడు అతనికి ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. 'పుత్రసంతతిలేని నాకు నువ్వే మూడు జన్మల పుత్రునిగా జన్మించాలి. ఈ బిడ్డ ముల్లోకాలని జయించేవాడు, వేదవేదాంగవిధుడు, కామరూపుడు, దీర్ఘాఆయుష్మంతుడు కావాలి' అని రంభుడు పరమేశ్వరుణి వరం కోరాడు. ఈశ్వరుడు అతనికి ఆ వరం ప్రసాదించాడు.

రాక్షస స్వభావుడైన రంభుడు ఇంటికి తిరిగిపోతూ దారిలో ఒక మహిషిని చూసి దానితో బలాత్కారంగా మైథునం సాగించాడు. అప్పుడు రుద్రుడు తన అంశంతో ఆ మహిషి



గర్భంలో ప్రవేశించాడు. చూలు నిండాక మహిషాకారంతో బిడ్డ జన్మించాడు. అతడే మహిషాసురుడు. అతను మహాబలవంతుడై ఇంద్రుని జయించి స్వర్గాధిపత్యం పొంది ముల్లోకాలన్ని గజగజలాడిస్తూ లోకకంటకుడయ్యాడు. ఒకసారి మహిషాసురుడు కాత్యాయన మహర్షి ఆశ్రమానికి వెళ్ళి అక్కడ స్త్రీ రూపం ధరించి మహర్షి శిష్యుని బాధిస్తూ వుండడంతో మహర్షి ఉగ్రుడై స్త్రీ చేతిలో నీకు మరణం సిద్ధిస్తుందని శపించాడు. అయినా ఆ అసురుడు తన దుష్టబుద్ధిని వీడక స్త్రీ సాధుపుంగవులని, దేవతలనీ, బాధిస్తూనే వచ్చాడు. అప్పుడు దేవతలంతా కలిసి ఆదిశక్తిని ప్రార్థించారు. ఆ దేవి 'ఉగ్రచండి' అనే పేరిట ఉద్భంచి మహిషాసురుణి సంహరించింది.

మరో జన్మలో మళ్ళీ ఈ మహిషుడు రంభుడి పుత్రునిగా పుట్టి తన దానవ నైజంతో దేవతలనీ పీడిస్తూవుంటే, ఆ దేవతల ప్రార్థనపై ఆదిశక్తి 'భద్రకాళి' రోపంలో అవతరించి మహిషుని ముట్టుపెట్టింది.మూడవ జన్మలో ఈ మహిషుడు ఘోరతపస్సు చేసి బ్రహ్మ వసువరాలు పొంది ఇష్టానువర్తిగా వ్యవహరిస్తూ లోకపీడితుడయ్యాడు. ఆ మహిషునికి ఒకరోజు మహాకాళి తనని ఒరిసిపట్టి తల నరికి రక్తపానం చేస్తున్నట్లు భయంకరమైన కలవచ్చింది. అందుకు కంపితుడై మహిషుడు భద్రకాళిని గూర్చి ఘోరతపస్సు చేశాడు. అప్పుడు దేవి ప్రత్యక్షమైంది. ఇక తనకు జనన మరణాలు లేకుండా వరం ప్రసాదించమని, నీ చేతిలో హతుడైన నాకు నీ యజ్ఞభాగార్హత కలగజేయవలసిందని మహిషుడు కోరాడు.

'మహిషా! నువ్వు రుద్రాంశసంభవు. నాకు వాహనం కావడానికి బ్రహ్మ నిన్ను సృష్టించాడు. ఇక నువ్వు నా వాహనంగా వుండి నేను నిలిచిన చోట పాదాక్రాంత శరీరుడవై నా సన్నిధిని నిలిచివుంటాను' అని దేవి పలికింది.ఆ తర్వాతా మహిషుడికి మళ్ళి జగన్మాత మాయ కప్పడంతో మళ్ళీ అసుర చేష్టలకు పూనుకొని దేవతలని, మునులని పీడిస్తూ వుండడంతో దేవతల ప్రార్థనపై మరో శక్తి శ్రీ కనకదుర్గామాత రూపం ధరించి సపరివారుడైన మహిషాసురుని సంహరించింది.

**శంభు నిశంభుల కథ :-**

మహిషాసురుని వలె అతి క్రౌర్యంగా వ్యవహరించిన శంభు నిశంభులనే రాక్షసులను దుర్గామాత వధించిన గాథ పురాణాల్లో చెప్పబడి వుంది. పూర్వం శంభునిశంభులనే రాక్షసులు ఇంద్రాది దేవతల్ని పదవీభ్రష్టుల్ని చేసి ముల్లోకాలకు అధిపతులై దేవముని గణాల్ని బాధించసాగారు. అప్పుడు దేవతలంతా దేవిని ప్రార్థించారు. వారి మొర ఆలకించిన దేవి శరీరం నుంచి దివ్యతేజోరూప లావణ్యాలతో ఒక కన్య ఉద్భవించింది. శంభునిశంభుల సేవకులైన ఛండాముండలు ఈ అపురూప లావణ్యవతి

వృత్తాంతాన్ని తమ ప్రభువులకు తెలిపారు. తమలో ఒకరిని వరించమని ఆమె వద్దకు రాయబారం పంపారు. శంభునిశంభులు. తనతో యుద్ధంచేసి తనను జయించిన వానినిగాని, తనతో సమాన బలపరాక్రమశాలిని గాని తాను పెళ్ళి చేసుకుంటానని ఆ కన్య బదులు చెప్పింది.

ఆ మాటలు విన్న శంభునిశంభులు కోపోద్రిక్తులై ఆ కన్యను పట్టిదెమ్మని తమ సేనాధిపతి ధూమ్రలోచనుడిని పంపారు. తనపై దండెత్తిన ధూమ్రలోచనుడిని, అతని సైన్యాన్ని దేవి సంహరించింది. ఆ రుధిరమంతా దేవి వాహనమైన సింహం త్రాగింది. ఈ వార్తవిన్న శంభునిశంభులు చతురంగ బలాలని సమకూర్చుకొని దేవిపై యుద్ధం ప్రారంభించారు. వారిని చూడగానే దేవి తన నుంచి మహాశక్తిని ప్రసరింపచేసి భ్రూమధ్య నుంచి ఖడ్గం, పాశం మొదలయిన ఆయుధాలు స ృష్టించి వాటితో రాక్షస గణాన్ని శంభునిశంభులని నిమేషకాలంలో హతమార్చింది.

**దుర్గాసుర సంహారం :-**

ఇలాగే దుర్గాసురుణ్ణి దేవి సంహరించిన కథ కూడా పురాణాల్లో పేర్కొనబడివుంది. పూర్వం దుర్గాసురడనే రాక్షసుడు బ్రహ్మను గూర్చి ఘోరతపస్సు చేసి అనేక వరాలు పొందాడు. ఆ వర గర్వంతో అతడు విర్రవీగుతూ ముల్లోకాలను గడగడలాడించసాగాడు. ఇంద్రాది దేవతలు అప్పుడు పరాశక్తికి మొరపెట్టుకోగా ఆ దేవి కరుణించి శతాక్షి రూపం ధరించి దుర్గాసురుణ్ణి సంహరించింది. ఆ దేవి హేమవర్ణ తేజస్సుతో వెలుగొందడం వల్ల హేమదుర్గే అని ఆమెను దేవతలు స్తుతించారు.

దుర్గాదేవి దుర్గాసురుని సంహరించడం కోసం, వరుణినిచేత శంఖం, అగ్నిచేత బల్లెం, వాయువుచేత బాణాలు అంబులపొది, ఇంద్రునిచేత వజ్రాయుధం, బ్రహ్మచేత అక్షమాల, సూర్యునిచేత కిరణాలు, శివుని చేత సింహ వాహనం పొందింది. స్కందపురాణం సహ్యాద్రి ఖండంలో ఈ దుర్గామాత విజయగాథలు పొందుపరచబడి వున్నాయి. శ్రీ మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి, బాలాత్రిపురసుందరి, లలితాత్రిపురసుందరి, రాజరాజేశ్వరి, చిఛక్తి రూపమైన కుండలినీ మహాశక్తియే శ్రీ కనకదుర్గాదేవి.

**సింహవాహినిగా అవతరించి మహిషాసురుని వధించిన మహామాయ**

మార్కండేయ పురాణంలో దేవీ మహత్మ్యంలోనూ లోకమాత గురించి పేర్కొన్నారు. వేదాలు, ఉపనిషత్తులలోనూ జగన్మాత శక్తి సామర్థ్యాలను అదుతేం

వేదాలు, ఉపనిషత్తులలో జగన్మాత శక్తిని అదుతేంగా వరి?ంచారు. దేవ్యుపనిషత్తు శక్తి ఉపనిషత్తులలో ముఖమైంది. త్రిపురతాపిన్యుపనిషత్తు కూడా ఎంతో ముఖ్యమైందే. ఇందులో శక్తి ఉపాసనా విధులు. శ్రీవిద్యోపాసన, శ్రీచక్రనిర్మాణం. అందులోని రహస్యాలు, ఇంకా ఎన్నో విధి విధానాలు వివరించారు. అదుతేమైన శక్తి రూపాలలో ముఖ్యమైనది కాళీ, దుర్గ, పార్వతి, లలితా, సరస్వతి. ఇవి నిత్య పూజలందుకునే శక్తిరూపాలు. వాటిలో వైష?వశక్తి అయిన మహామాయే మహాకాళి. సర్వభూతాలకు లయకారకుడైన మహాకాలుని లయమొనర్చే శక్తి కాళి. కాలాన్ని లయింపజేసేది కాళి. సృష్టికి పూర్వమున్న అంధకారరూపమే కాళీస్వరూపం. దుర్గాదేవి మరో అవతారమే కాళీమాతగా అభివరి?ంచారు

ఋగ్వేదంలో కాళి ఆవిర్భావం వివరించారు. మార్కండేయ పురాణంలో దేవీ మహత్మ్యంలోనూ పరాశక్తి గురించి పేర్కొన్నారు. దేవమాత అదితికి ఆదిత్యులు జన్మించారు. అందుకే సూర్యోదయ, అస్తమయాలు రెండూ అదితికి అన్వయింపబడ్డాయి. కానీ, అదితి ఉదయత్వాన్ని తాను ఉంచుకొని, అస్తమయాన్ని దితికి అన్వయించింది. ఈ ఇద్దరూ చీకటివెలుగులు, స ృష్టిలయలు, జనన మరణాలు, జ్ఞానాజ్ఞానాలకు అధి దేవతలు. ఈ ఇద్దరితత్వాలు ఏకమై కాళీమాత అనే సంయుక్త రూపం ఏర్పడిందని ప్రశస్తి.కాళీ స్వరూపం బాహ్యానికి భయంకరం. సదాశివుని ఆసనంగా చేసుకుని, ఆయన గుండెల మీద ఒక కాలును ఉంచి దిగంబరంగా నిలబడి ఉంటుంది.

నల్లని రంగు, మెడలో 54 కపాలలతో కూర్చిన దండ, ఒక చేతిలో రక్తసిక్తమైన శిరస్సు, రెండో చేతిలో కత్తి. మరో కుడిచేయి అభయముద్రలో ఉండి, ఎడమ చేయి అభయ ప్రదానం చేస్తున్నట్టు ఉంటుంది. నుదుట మూడో కన్ను ప్రజ్వలిస్తుంటే, నాలుక రక్తసిక్తమై వేలాడుతుంటుంది. ఆమె దిగంబరి. కానీ, దిక్కులనే వస్త్రాలుగా ధరించిన దేవత. తెల్లనిఛాయా శివుడు శుద్ధచిద్రూపుడై శవాక ృతిగా ఉండగా, క్రియారూపిణి అయిన కాళికాశక్తి ఆయనపై ఆధారపడి ఉంది. సౌమ్య, రౌద్ర రూపాల సమన్వయాకారమే కాళీస్వరూపం. తాత్విక ద ృష్టితో కాళీ స్వరూపాన్ని పరిశీలిస్తే ఆమె తత్వమయి. స ృష్టికి అవసరమైన ఇఛాశక్తి. అమ్మ ధరించిన కపాలాలు 54 సంస్క ృత అక్షరాల సంపుటి. ఆ కపాలాలు ఆయా అక్షరాలను ఉఛరిస్తే, ఆ శబ్దాలు ఏకస్వరమై అ, ఉ, మ స్వరూపమై 'ఓం'కారమైంది. చండముండులను వధించి చాముండేశ్వరిగా ప్రసిద్ధి చెందింది

## దేవదేవి ఆవిర్భావం

పూర్వం మధుకైటభులనే రాక్షసులను వధించడానికి బ్రహ్మదేవుని కోరికపై మహామాయ విష్ణువును నిద్రలేపింది. యోగనిద్ర నుంచి మేల్కొన్న విష్ణువు, మధుకైటభులతో పదివేల సంవత్సరాలు పోరాడినా వారిని జయించ లేకపోతాడు. దీనిని గమనిస్తున్న మహాదేవి.. మధుకైటభులను మోసపూరితుల్ని చేస్తుంది. దీంతో అంతకాలంగా తమతో పోరాడినందుకు శ్రీమహావిష్ణువును మెచ్చుకుని మీకు ఏం వరం కావాలని కోరగా, దీనికి శ్రీహరి వారి మరణాన్ని వరంగా అడుగుతారు. తమకు ఇక మరణం తప్పదని నిర్ణయించుకున్న ఇరువురూ... తమను నీరులేనిచోట సంహరించమని అంటారు.

అనంతరం శ్రీమహావిష్ణు వారిని పైకెత్తి భూఅంతరాళంలో సంహరిస్తుండగా మహామాయ పది తలలు, పదికాళ్లు, నల్లని రూపుతో 'మహాకాళి'గా ఆవిర్భవించి సహాయపడుతుంది. అనంతరం సింహవాహినిగా మహిషాసురుని, మహామాయ సరస్వతి రూపిణిగా శుంభ, నిశుంభలను వధించింది. చండ, ముండలను సంహరించి చాముండి అని పేరు తెచ్చుకుంది. కంసుడి వధకు నంద అనే పేరుతో నందుని ఇంట ఆవిర్భవించి శ్రీ క ృష్ణునికి సహాయపడింది.

తర్వాత ఐదో అవతారం ఒక రాక్షసుడి సంహార సమయాల్లో ఆమె దంతాలు రక్తసిక్తమవడం వల్ల 'రక్తదంతి' అయ్యింది. లోకాలను కరువుకాటకాల నుంచి తప్పించి 'శాకంబరి'గా.. దుర్గుడను సంహరించి 'దుర్గ'గా, మాతంగిగా నవవిధ రూపాల్లో భక్తులను అనుగ్రహిస్తోంది. అలాంటి పరాశక్తిని నవరాత్రుల్లో ప్రార్థించి విజయదశమి నాడు నిష్ఠతో పూజించే వారికి సకల సంతోషాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. అలాగే విజయదశమి నాడు విద్యాభ్యాసంతో పాటు ఏదేనీ శుభకార్యాలకు శ్రీకారం చుడితే విజయవంతమవుతాయి.

## అక్టోబర్ 10న ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవంగా ప్రకటించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శంకబ్రత బాగ్చీ విశాఖ పోలీస్ కమిషనర్‌గా భాద్యతలు తీసుకున్న నాటి నుండి విధి నిర్వహణలో నగరంలో పర్యటిస్తున్నప్పుడు దయనీయమైన స్థితిలో ఉన్న ఒంటరి మహిళలు, అభాగ్యులను చూసి వెంటనే స్పందించి స్థానిక పోలీసుల ద్వారా ఎ.యు.టి.డి షెల్టర్ హెూమ్స్ కి అప్పగిస్తూ సహకరిస్తున్నారు. అక్టోబర్ 10న ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుతున్న విషయాన్ని తెలియజేసి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున మద్దతు కోరగా వెంటనే ఎ.యు.టి.డి, జి.వి.యం.సి షెల్టర్ల సిబ్బందిని ఆహ్వానించారు. షెల్టర్లలో ఉన్న రెసిడెంట్స్ తో పాటు వెళ్ళి కలవడం జరిగింది. ఈక్యాంపెయిన్ ఉద్దేశ్యం వివరించి, రోజూ వారీ చేస్తున్న పనిలో పోలీస్ డిపార్ట్మెంట్ తో ఎదురవుతున్న సవాళ్ళను తెలియజేయడం జరిగింది. అక్టోబర్ చివరి శనివారం నాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, పోలీసు సిబ్బందితో జరగబోయే సమావేశంలో ఎ.యు.టి.డి ని ఆహ్వానిస్తామని, అందరి సమక్షంలో చర్చిద్దామని హామీ ఇచ్చారు. బాగా పనిచేయండని ప్రోత్సహించారు.

## మత్స్యకారులతో టాటాట్రస్ట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** టాటా ట్రస్టు ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు టాటా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకారుల విభాగానికి సలహాదారుడు గా 2015 నుండీ 2021 వరకు పని చేసిన అర్జిల్లి దాసు ఒక ప్రకటనలో తెలిపారు, రతన్ టాటా మత్స్యకారుల తో పని చేయాలని వారు అభివృద్ధికి టాటా ట్రస్ట్ కృషి చేస్తుందని టాటా చెప్పేవారని అర్జిల్లి దాసు గుర్తు చేశారు.

విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్ వద్ద 75 లక్షల రూపాయలు ఫిష్ మార్కెట్ నిర్మాణానికి టాటా ట్రస్ట్ నిధులు మంజూరు చేసిందని, 62 మంది మత్స్యకార యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలు ఇచ్చిందని అర్జిల్లి దాసు వివరించారు.

2017 నుండి 2019 వరకు శ్రీకాకుళంలో మత్స్యకారుల సామాజిక, ఆర్థిక అంశాలపై మత్స్యకారుల తో సమావేశాలు ఏర్పాటు చేసి, వారు సమస్యలపై ఒక నివేదికను తయారు చేసినట్లు అర్జిల్లి దాసు వివరించారు, అర్జిల్లి దాసు ఈ సందర్భముగా మహనీయుడు రతన్ టాటాకి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఐశ్వర్య లక్ష్మికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐశ్వర్య లక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు గావించారు . శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ఐశ్వర్య లక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకాలు గావించారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ,ఉమాదేవి దంపతులు ,భక్తులు పాల్గొన్నారు.

## యాలకులు, లవంగాలతో కామాక్షి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహెూత్సవాలు శుక్రవారం కామాక్షమ్మ అమ్మవారి మూలవిరాట్కు 8 కేజీలు యాలకులు, రెండు కేజీలు లవంగాలతో ప్రత్యేక అలంకారం చేశారు. అమ్మవారి శ్రీ భద్రకాళి దేవిగాఅవతారంలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు, మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పండూరు సత్యనారాయణ,ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శొంఠ్యాణమల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆపకుంటే ప్రతిఘటన తప్పదు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పోర్టు గోల్డెన్‌జూబ్లీ ఆసుపత్రి ప్రైవేటీకరణను మోడీ ప్రభుత్వం ఆపకుంటే ప్రజా ప్రతిఘటన తప్పదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు హెచ్చరించారు.

పోర్టు ఆసుపత్రిని పోర్టునిధులతోనే 300 పడకల మల్టీసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి. పిపిపి పేరుతో ప్రైవేటీకరణ వద్దు. ప్రైవేటీకరణ టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సాలిగ్రాంపురంలోని పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి ముందు నేడు ఉదయం 8గం?ల నుండి ధర్నా ,ప్రదర్శన నిర్వహించింది.

ఈ సందర్భంగా జరిగిన సభనుద్దేశించి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖ పోర్టు సాలీనా సుమారు రూ?300కోట్లు లాభాలు ఆర్జిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో సుమారు రూ170 కోట్లు ఆదాయం సమకూరుస్తోంది. వేలాది ఎకరాల భూములు కలిగివుంది. కార్గో హేండ్లింగ్ ,ఇతర విభాగాల్లో దేశంలో పలు రికార్డులు సాధించింది. పోర్టు ఈ ఘనత సాధనలో సంస్థ ఉద్యోగులు, కార్మికుల పాత్ర విశిష్టమైనది. వీరి ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, యాజమాన్యాది. దశాబ్దాలుగా పోర్టు ఆసుపత్రి ఈ పాత్ర పోషిస్తోంది.

ప్రభుత్వరంగ సంస్థలను, ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం పోర్టు ఆసుపత్రిని సైతం ప్రైవేటుకు కట్టబెట్టేందుకు పూనుకుంది. ఇందుకు టెండర్లు ఆహ్వానించింది. ఈ ఆసుపత్రిపై ఆధారపడిన 40వేల మంది లబ్దిదారుల ఆరోగ్యాలను కార్పొరేట్ల చేతుల్లో పెట్టేందుకు పూనుకుంది. ఇది కార్మిక కుటుంబాల వైద్య హక్కును హరించడమే అవుతుంది.

కోవిడ్ సమయంలో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజలను పీల్చి పిప్పి చేసాయి. ఆర్థికంగా దోపిడీ చేసాయి. ధనం వున్న వారికే వైద్యం అందించాయి. దీనికి భిన్నంగా ప్రభుత్వ ఆసుపత్రులు ఆశేష త్యాగాలతో సేవలు అందించాయి. వేలాది మంది కోవిడ్ రోగులను కాపాడాయి. దీనిలో విశాఖ పోర్టు ఆసుపత్రి విశిష్ట కృషి చేసింది. విశాఖ పోర్టు స్టేడియంలో వందలాది బెడ్స్ వేసి ప్రజల ప్రాణాలను కాపాడింది.

కోవిడ్ మహమ్మారి విపత్తును గుణపాఠంగా తీసుకొని అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రైవేటు వైద్యం బదులు ప్రభుత్వ వైద్యానికి ప్రాధాన్యత నిస్తున్నాయి. కోవిడ్ సమయంలో తీవ్రంగా నష్టపోయిన దేశాల్లో భారతదేశం ఒకటి. కానీ మోడీ ప్రభుత్వం ఈ గుణపాఠాలు తీసుకోవడం లేదు ఉన్న ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తోంది.

పోర్టు అభివృద్ధి కోసం కృషి చేసిన, చేస్తున్న కార్మికుల, వీరి కుటుంబాల ఆరోగ్యాల కన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యత నిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రైవేటీకరణ చర్యలను నిలవరించాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి. స్థానిక ఎం.పి., ఎం.ఎల్.ఎలు పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆపించాలి. పోర్టు నిధులతోనే దీనిని మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. లేని పక్షంలో ప్రజా ప్రతిఘటన తప్పదని ఎం.జగ్గునాయుడు హెచ్చరించారు.

సభకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.ఈశ్వరమ్మ, బి.పద్మ, యు.ఎస్.ఎన్.రాజు లు ప్రసంగిస్తూ పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళన విజయం సాధించేవరకు ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఆసుపత్రి రక్షణకై పోరాడుతున్న పోర్టు సిఐటియు,ఇతర కార్మిక సంఘాలను అభినందించారు.పోర్టు ఆసుపత్రి వైద్యాన్ని పొందుతున్న ప్రతి ఒక్కరూ ఈ ఆందోళనలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

పార్టీ జిల్లా నాయకులు పి.పైడిరాజు, అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, ఎం.రాంబాబు, బి.రమణి, ఎం.సుబ్బారావు, వెంకటరావు, సత్యనారాయణ, కె.ఎం. కుమారమంగళం, కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ బద్ధంగా సిరిమానోత్సవం



**విజయనగరం:** శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అన్ని సంప్రదాయాలను పాటిస్తూ భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో అమ్మవారి పండగ ఏర్పాట్ల పై సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి సిరిమానోత్సవాన్ని 15 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకే ఖచ్చితంగా ప్రారంభించాలని, 5 గంటల కు పూర్తి చేయాలనీ ఆదేశించారు. సిరిమాను వద్ద పని చేసే సిబ్బంది అందరూ నిర్ణీత సమయానికి సిరిమాను ప్రారంభం అయ్యేలా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అటవీ శాఖాధికారులు, ఆర్.డి.ఓ లు దగ్గరే ఉండి పర్యవేక్షించాలన్నారు. తొక్కిసలాట జరగకుండా సిరిమాను వద్ద అందుకు సంబంధించిన వారు తప్ప ఇతరులు లేకుండా రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అమ్మవారి దర్శనాలకు మంత్రులు స్థాయి వి.ఐ.పి లు వచ్చేటప్పుడు తప్ప సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగేలా క్యు లైన్లను నిలుపుదల చేయవద్దని, అందరికీ త్వరగా దర్శనం అయ్యేలా చూడాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ క్రమ పద్ధతి లో ఉండాలని, శాంతి భద్రతలను దృష్టి లో పెట్టుకొని పోలీస్, అధికారులు జాగ్రత్త వహించాలని తెలిపారు. అమ్మవారి ప్రసాదాలను అందరికీ సరిపడేటట్టు తయారు చేసుకోవాలని, ప్రసాదాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయాలనీ తెలిపారు. అలాగే క్యు లైన్ల లో ఇచ్చే మజ్జిగ, ఉచిత ప్రసాదాలను, తాగు నీటిని కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయాలనీ తెలిపారు.

ఈ సమావేశం లో జే.సి సేతు మాధవన్, డి.ఆర్.ఓ అనిత, ఆర్.డి.ఓ కీర్తి, డి.ఎస్.పి శ్రీనివాస రావు, ఈ.ఓ ప్రసాద రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ కాంతిమతి , మన్సాస్ ఈ.ఓ , పైడితల్లి అమ్మవారి ప్రధాన పూజారి తదితరులు పాల్గొన్నారు.

## తాను మరణించి... మరో ఐదుగురిని బ్రతికించాడు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తాను చనిపోతూ మరో ఐదుగురు ప్రాణాలు కాపాడారు ఒడిశా చెందిన వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 09వ తేదీన ఒడిశా పర్లాకిమిడి జిల్లాకు చెందిన నరేష్ పట్నాయక్ (32) పొద్దునే ఇంట్లో స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబ సభ్యులు దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ లో తీవ్ర రక్తస్రావం అవుతుందని అక్కడ వైద్యులు తెలపడంతో అత్యవసర చికిత్స నిమిత్తం ఒడిశా నుంచి విశాఖలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో బృందం శుక్రవారం బ్రెయిన్ డెడ్ గా ప్రకటించారు. ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులు భార్య, కుమారుడు, కుమార్తె, బంధువులకు అవగాహన కల్పించారు.. అవయవ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడంతో ఈ విషయాన్ని జీవన్ దాన్ రాష్ట్ర



కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు.. ఆయన నరేష్ పట్నాయక్ శరీరంలో పనిచేస్తున్న ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, లివర్ అవయవాలను సేకరిం చేందుకు అనుమతి జారీ చేశారు. సేకరించిన అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం ఐదుగురుకు కేటాయించారు.. అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు... అలాగే విజయవంతంగా అవయవాలను సేకరించి తరలించిన వైద్య బృందానికి..గ్రీన ఛానల్ ద్వారా అవయవాలు వేగంగా చేరేందుకు సహకరించిన నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. దీనితో నరేష్ చనిపోతూ మరో ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు.

**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు -డాక్టర్ కే రాంబాబు, రాష్ట్ర కోఆర్డినేటర్, జీవన్ దాన్**

అవయవ దానంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగు తుంది. అందువల్లనే ఈ మధ్య కాలంలో అవయవాలు దానం చేసేందుకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ముందుకు వస్తున్నారు. అవయవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో రోగులు ఎదురుచూస్తున్నారు.. ఇలా అవయవ దానం చేసేందుకు ముందుకు రావడం ద్వారా వారి జీవితాల్లో నూతన వెలుగులను నింపిన వాళ్లమవుతాం.. అవయవ దానం పై ఉన్న అపోహలను వీడి అవయవాల కోసం ఎదురుచూస్తున్నటువంటి వారికి అండగా నిలవాలి.



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2018 డిసెంబర్ 10 తేదీన ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ నందు పూర్వ విద్యార్థుల కలయిక సందర్భంగా ఆనాడు రతన్ టాటాకి ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు పరిశోధకులు మరియు అతిథి అధ్యాపకులు మరియు దివ్యాంగుల తరపున ఆయనకి స్వాగతం పలకడానికి ఆరోజు నాకు అవకాశం లభించింది. ఆ మాట్లాడినటువంటి సందర్భాలు ఎంతో మధురమైన సంఘటనగా నా లైఫ్ లో గుర్తుండిపోయే వ్యక్తిగా ఆ మధుర క్షణాన్ని జ్ఞాపకాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన యొక్క ఆశయాలను అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తారని ఈ సందర్భంగా ఆ క్షణాలు ఎంతో మధురమైన అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. డాక్టర్ ఎం సురేష్ మీనన్ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ డాక్టర్ ఫారం. **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**

## బాలికలకు భరోసానిద్దాం



**విజయనగరం:** బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి జంక్షన్ నుంచి పోలీస్ బేరెక్స్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద మానవహారాన్ని నిర్వహించి, బాలికల సంరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, బాలికలకు అన్ని విధాలా అండగా నిలుస్తామని చెప్పారు. వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం తరపున వారికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఆడపిల్లల భద్రత... అందరి బాధ్యత**

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ, బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రతీఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు, ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షురాలు హిమబిందు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, సిడిపిఓలు, డిసిపియు, ఒన్ స్టాప్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాకాంబరి శ్రీ కనకమహాలక్ష్మిని దర్శించుకున్న వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దసరా శరన్నవరాత్రి మహెూత్స వంలో భాగంగా శాకాం బరీ అవతారంలో ఉన్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారినీ శుక్రవారం ఉదయం దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ దర్శించు కున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ నవరాత్రి పర్వదినాన వివిధ రూపాలలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనం ఇవ్వడం ఆనవాయితీ అన్నారు. స్వయంబుగా వెలిసిన బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు దక్షిణ నియోజకవర్గ పరిధిలో ఉండి ఉత్తరాంధ్ర కల్పవల్లిగా వీరాజల్లడం స్థానికుల అదృష్టం అన్నారు. విశాఖను కాపాడుతున్న కనకమహాలక్ష్మి అమ్మవారి కరుణాకటాక్షం సమస్త జీవరాశులపై ఉండాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు.

## పనిచేయని గవర్నమెంట్ ఉద్యోగులకు డేంజర్ బెల్స్ : మోదీ



అవినీతిపరులు, పనిచేయని అధికారులపై వేటు వేయాలని యూనియన్ సెక్రటరీలను ప్రధాని మోదీ ఆదేశించారు. రూల్స్ ప్రకారం వారి పనితీరును మూల్యాంకనం చేయాలని సూచించారు. అంచనాలను అందుకోని వారికి సిసిఎస్ రూల్స్‌లోని ఫండమెంటల్ రూల్ 56(జె) రూల్ (48) ప్రకారం రిటైర్మెంట్ ఇచ్చేయాలని ఆదేశించినట్టు తాజాగా తెలిసింది. వీరికి మూడు నెలల నోటీస్ లేదా వేతనం ఇస్తారు. ఈ రూల్స్ అమల్లోకి వచ్చాక ప్రభుత్వం 500 మందిని ఇంటికి పంపేసింది.

# 'త్రిరాత్ర వ్రతదీక్ష' అంటే ఏమిటి ?




అమ్మ దయతోనే సర్వ జగత్తూ నడయాడుతోంది. ఆ అమ్మ కరుణా పారీణ. ఆ తల్లి అమృతహృదయ. ఆమె చల్లని చూపులకోసం అఖిలాండాలు ఎదురు చూస్తుంటాయ. అందుకే ఆరాధించడానికి తిథి వార నక్షత్రాలు లేకపోయినా ఈ ఆశ్వీయుజమాసాన వచ్చే శుద్ధ పాడమి మొదలుకుని నవమి వరకు ఆ తల్లిని కొలిచినవారికి కోటిజన్మలలోని పాపరాశి భస్మమవడమే కాదు తుదిలేని పుణ్యరాశి లభ్యవౌతుందట. అందుకే సజ్జను లందరూ ఈ జగాలనేలే జగన్మాత వ్రతాన్ని ఆచరించడానికి వేయ్యి కనులతో ఎదురు చూస్తుంటారని అలా చూసి అమ్మ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరుకున్న కోరికలన్నీ సిద్ధిస్తాయని లిదేవీభాగవతంలి చెబుతోంది. ఈ వ్రతరాజాన్నే దుర్గాదేవి వ్రతమని , కుమారీ పూజ అనీ అంటారు. ఈ చల్లని తల్లిని మనలోని తిమిరాంధకారాన్ని పారద్రోలమని రాత్రివేళ అర్చించడం సంప్రదాయం. అందుకే ఈ రాత్రిళ్లను శరన్నవ రాత్రులుగా కూడా అభివర్ణిస్తారు. ఈ తల్లి శక్తి అనంతం , అనిర్వచనీయం. మహిమోపేతం. శరన్నవరాత్రులలో తల్లి తొమ్మిదిరకాలుగా అర్చించి పూజిస్తారు.

మూడు కన్నులతో , పదహారు చేతులతో త్రిశూలాన్ని ధరించి ఉంటుంది. పాముల కంకణాలతో , నల్లని కంఠంతో , నల్లని వర్ణంతో కనిపించే తల్లిని షోడశ భుజ దుర్గాదేవిగా , ఎనిమిది చేతులతో మహిషి (ఎద్దు) తలమీద ఎక్కి బంగారు వర్ణంతో కనిపించే అమ్మను వనదుర్గాదేవిగా , రుద్రాంశతో సింహవాహన రూఢిగా శ్యామల వర్ణంతో సర్వభూషణ శోభితంగా దర్శనం ఇచ్చే తల్లినిరుద్రాంశ దుర్గాదేవిగాను , వివిధ మణిమయ భూషణాలతో సింహ వాహనాన్ని ఎక్కి శూలినీ దుర్గాదేవి స్వరూపంగా , అష్టభుజాలతో , చంద్రరేఖను ధరించిన శిరస్సులో మూడు కళ్ళతో ప్రకాశించే అగ్ని దుర్గాదేవి స్వరూపంగా , సింహ వాహనంతో జయదుర్గాదేవిగా , మెరుపు తీగ లాంటి బంగారు వర్ణ శరీర కాంతితో , బంగారు పద్మం మీద ఆశీనురాలై , ఇంద్రాది దేవతలందరిచేత స్తుతించబడే వింధ్యావాసిని దుర్గాదేవి స్వరూపంగా ఎర్రని శరీర వర్ణంతో కుడి చేత తర్జనీముద్రని , ఎడమ చేత త్రిశూలాన్ని ధరించి భయంకర స్వరూపంతో రిపుమారిణి దుర్గాదేవి స్వరూపంగా , తెల్లని శరీర వర్ణంతో , మూడు కళ్ళతో ప్రసన్నమైన ముఖంతో ప్రకాశిస్తుంది. కుడివైపు చేతుల్లో అభయముద్ర చక్రాలను ఎడమవైపు నడుంమీద ఒకచేతిని , మరో చేత శంఖాన్ని ధరించి విష్ణు దుర్గాదేవి స్వరూపంగా జగన్మాతను కొలుస్తారు. ఇలా శరన్నవ రాత్రులలో అమ్మను కొలిచిన వారికి సర్వాభీష్టాలు కలుగుతాయి. లిఇలా తొమ్మిదిరోజుల వ్రతం పాటించలేనివారు సప్తమి , అష్టమి , నవమి తిథులలో దీక్ష పాటిస్తారు. దీనిని 'త్రిరాత్ర వ్రతదీక్ష' అని పిలుస్తారు.లి ఇంకొందరు అమ్మ వ్రతంలో భాగంగా బొమ్మల కొలువును తీర్చిదిద్ది చిన్ని పిల్లలకు పప్పు బెల్లాలు , శనగగుగ్గిళ్ళు , ముత్తైదువులకు పసుపుకుంకుమలతో పండు తాంబూలాలు పంచు కొంటారు. నిత్య పూజలు ఆచరిస్తూ , నిత్య నైవేద్యాలు చేస్తూ సుమంగళీ వ్రతాలు , కుంకుమార్చనలు , పుష్పాలంకరణలు , మొదలైనవన్నీ ఈ నవరాత్రి వేడుకల్లో భాగాలై కనులపండువను , భక్తులను ఆనందపరవశులను చేస్తాయి.

అష్టమి అంటే దుర్గాష్టమిని మహాష్టమి అని కూడా అంటారు. ఆ రోజంతా అష్టమి తిథి ఉంటే దుర్గాష్టమి. అలా కాకుండా అష్టమి వెళ్లి ఆనాడే నవమి తిథివస్తే దానిని మహాష్టమి అంటారు. ఈ దుర్గాష్టమి రోజున అమ్మవారిని సహస్ర నామాలతో , కుంకుమార్చనలతోనూ అర్చిస్తే , సత్ సంతాన భాగ్యం కలుగుతుంది. ఈ దుర్గాష్టమి రోజు లలితా సహస్ర నామం పఠించేవారికి ఎలాంటి భయాలు దరిచేరవు. నవరాత్రి దీక్షలో మహానవమి ముఖ్యమైనవి. మంత్రసిద్ధి జరిగే ఈ రోజుని లి'సిద్ధిదా'లి అని పిలుస్తారు. నవమి రోజున మహార్నవమి అంటూ పూజ చేస్తారు. పూర్వకాలంలో జైత్రయాత్రలకు వెళ్ళే రాజులు , చక్రవర్తులు నవమి రోజున ఆయుధ పూజలు చేసేవారు. అలా చేయడంవల్ల వారికి విజయం సంప్రాప్తించేది. కాలక్రమంలో అదే ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఆ రోజు వాహనాలు , యంత్రాలున్నవారు సహస్రనామ పూజగానీ , అష్టోత్తర శతనామ పూజ కానీ చేయడం శ్రేయస్కరం కాగలదు.

దశమి రోజున శమీ పూజ చేస్తారు. దీనిని అపరాజిత పూజ అని కూడా పిల్వడం జరుగుతోంది. 'శమి' అంటే జమ్మి చెట్టు . ఈ రోజున జమ్మి చెట్టును పూజిస్తారు. పాండవులు అజ్ఞాత వాసానికి వెళుతూ తమ ఆయుధాలను జమ్మి చెట్టు తొర్రలో దాచారట. ఉత్తర గోగ్రహణ సమయంలో అర్జునుడు తన గాండీవాన్ని జమ్మి చెట్టుమీద నుంచే తెచ్చుకున్నాడట. తమ కోర్కెలు నెరవేరాలని కోరుకునేవారు తమ గోత్ర నామాలతో శమీపూజ చేయించుకోవడం శ్రేయస్కరం. శమీ పాపాలను నశింపజేస్తుంది. శత్రువులను సంహరిస్తుంది. అంటే శత్రుపీడ లేకుండా చేస్తుంది.

# శతకం పట్టు, కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా దసరా ఉత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అనకాపల్లి గవరపాలెం శతకం పట్టులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. దసరా మహోత్సవం శనివారం అత్యంత గానంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించడంతోపాటు గవరపాలెం పురవీధులు విద్యుత్ దీపాలంకరణలతో భారీ విద్యుత్ కటౌట్లతో ఏర్పాటు చేశారు. అమ్మవారి రథం సాయంత్రం ఊరేగింపు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం అవతుంది. ఊరేగింపులో నవదుర్గలతో విఘ్నేశ్వరుడు ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఊరేగింపు ఆర్టిసి కాంప్లెక్స్ నుండి పట్టణ మెయిన్ రోడ్డు కూడా గవరపాలెం పురవీధుల గుండా అమ్మవారి ఆలయం వద్దకు సాగుతుంది. అమ్మవారి ఊరేగింపులో ఒరిస్సా రాష్ట్రం నుండి బలంగిర్ బాజా, కేరళ వాయిద్యాలు యానం వారి తాంబూలం బ్యాండ్, గూడెం వారి గారడి ఏలూరు వారి గరగలు, జగ్గంపేట గుర్రాలు డాన్స్, పులి వేషాలు, విశాఖ వారిచే కోబ్రా డ్యాన్సులు, ఒరిస్సా రాష్ట్రం వారి జై గటలు, అలాగే ధూమ్ తడాక, ఏలూరు వారి బేతాళ సెట్స్, తాడే పల్లి గూడెం వారి బుట్ట బొమ్మలు తదితర జానపద కళా రీతులు ఊరే గింపులో చోటు చేసుకుంటాయి.

నీతో పాటు గవర పాలెం పలు ప్రాంతాలలో సాంస్కృతి కార్యక్రమాలు పరమేశ్వరి పార్కు వద్ద జి ఎస్ మెగా డాన్స్ షో, బి శెట్టి అప్పారావు కళ్యాణ మండపం వద్ద నాన్ స్టాప్ దేవర డూప్స్, దాడి వారి వీధి వద్ద డాన్స్ టు నైట్, కాండ్రేగుల నారాయణరావు ఇంటి వద్ద రేలారే రేలా, రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద డ్యాన్స్ బేబీ డ్యాన్స్, కొణతాల శివరామయ్య ఇంటి వద్ద డైనమిక్ డ్యాన్స్ షో, కొణతాల మనోహర్ నాయుడు విగ్రహం వద్ద మంగమ్మ శపథం బుర్రకథ, దాడి భోగలింగం విగ్రహం వద్ద కిక్ డ్యాన్స్ అండ్ డ్యాన్స్, చిన్న రామస్వామి గుడి వద్ద డూప్స్ అండ్ డూప్స్, పార్క్ గోడ దక్షిణంలో కమిటీ కుర్రోళు ్ఠ యూత్ డాన్స్, బుద్ధ గంగు నాయుడు ఇంటి వద్ద భక్తి రంజని ఆర్కెస్ట్రా, తదితర స్టేజ్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, శాశ్వత చైర్మన్ ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ సూకరాజు ఆధ్వర్యంలో ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. పుర ప్రజలు అమ్మవారి ఊరేగింపును, ఉత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆలయ కమిటీ కోరింది.

# మంత్రి పార్థసారథిని సత్కరించిన ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తన ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(రి. నెం.312/2024) రాష్ట్ర ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు, స్మాల్ పత్రికలకు సహకార అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ తో పాటు ఇంకా ఎంప్యానల్ మెంట్ కాని స్మాల్ దినపత్రికలు,పిరియాడికల్స్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలే కాకుండా విలేకర్లకు ఇంకా ఏ విధంగా మేలు చేయాలనే విషయాలపై ప్రతిపాదనలు పంపాలని ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.

**ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ ను కలసిన అసోసియేషన్ ప్రతినిధులు:**

అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సమాచార,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లాను సెక్రెటరేట్ లో కలిసి ఎంప్యానల్డ్ స్మాల్ దిన పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్ మెంట్ లేని స్మాల్ దిన పత్రికలకు ఎంప్యానల్ మెంట్ సదుపాయం కల్పించాలని, తెలంగాణ లో మాదిరిగా వార,పక్ష,మాస పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకరించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.మంత్రి పార్థసారధిని,డైరెక్టర్ హిమాంస శుక్లా ను కలిసిన అసోసియేషన్ ప్రతినిధి బృందంలో ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్,నందిగం కోటేశ్వరరావు, కార్యదర్శి టి.మారుతి చౌదరి తదితరులు ఉన్నారు.

# ఆయుధ పూజ ఎందుకు చేస్తారు?

హిందూ మత విశ్వాసాల ప్రకారం, మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అశ్విని మాసం శుక్ల పక్షంలో మహా నవమి అంటే తొమ్మిదో రోజున కచ్చితంగా ఆయుధాలను పూజిస్తారు. హిందూ మతంలో ఆయుధాల పూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దసరా పండుగకు ఒకరోజు ముందు జరుపుకునే పూజలో ఆయుధాలను పూజిస్తారు. కొన్ని ప్రాంతాల్లో విజయదశమి రోజున ఆయుధాల పూజ చేస్తారు. పురాణాల ప్రకారం, పాండవులు కూడా తమ విజయాన్ని కోరుతూ ఆయుధాలకు పూజ చేశారు. ఈ నేపథ్యంలోనే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయుధ పూజలు చేస్తారని పండితులు చెబుతారు. ఈ సందర్భంగా ఆయుధ పూజలను మహా నవరాత్రుల్లోనే ఎందుకు చేస్తారు.. వాటి ప్రాముఖ్యత ఏంటనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మహానవమి రోజున..**

ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక పనిలో బిజీగా ఉంటారు. అలాంటి వారు నవరాత్రులలో అన్ని రోజులూ పూజలు చేయలేనివారు చివరి మూడు రోజుల్లో దుర్గాదేవిని పూజిస్తే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని దేవీ భాగవతంలో పేర్కొనబడింది. అందుకే సప్తమి, దుర్గాష్టమి, మహర్నవమి రోజులు త్రిమూర్త్యాత్మక దేవీ స్వరూపానికి నిదర్శనాలు. మహిషాసుర మర్దినిగా రాక్షసుడిని వధించి, విజయం సాధించిన స్ఫూర్తితో పూర్వం రాజులు ఈ శుభ ముహూర్తాన్నే దండయాత్రలకు ఎంచుకునే వారని పురాణాల్లో పేర్కొనబడింది. తెలుగు పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో వచ్చే శుక్లపక్ష నవమిని మహానవమి అని పిలుస్తారు. దుర్గాష్టమి, విజయదశమిలాగే 'మహర్నవమి' కూడా దుర్గా మాతకు విశేషమైన రోజు.

**నిమజ్జన వేడుకలు..**

నవరాత్రుల చివరి రోజున తొమ్మిది మంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహించే శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో మహా నవమి రోజున బతుకమ్మ పూజ చేసి సరస్వతీ పూజ చేస్తారు. అనంతరం బతుకమ్మ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ కొన్ని ప్రాంతాల్లో నిమజ్జన వేడుకలు నిర్వహిస్తారు. అన్నింటికంటే ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు.

**పనిముట్లకు ప్రత్యేక పూజలు..**

దక్షిణ భారతంలో ప్రధానంగా తెలుగు రాష్ట్రాలు, కర్నాటక, తమిళనాడులో ఆయుధ పూజను ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున తమ ఇంట్లో, దుకాణాల్లో, కార్యాలయాల్లో ఉండే పనిముట్లన్నింటికీ ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 11వ తేదీన శుక్రవారం నాడు ఆయుధ పూజ జరుపుకోనున్నారు.

**ఆయుధ పూజ ప్రాముఖ్యత..**

మరోవైపు తమ పూర్వీకులను పునీతులను చేయడానికి భగీరథుడు కఠోర తపస్సు చేసి గంగమ్మ తల్లిని నింగి నుంచి నేలకు రప్పించింది కూడా ఈరోజే. అందుకే నవరాత్రుల్లో మహానవమి అత్యంత ముఖ్యమైనదిగా పరిగణిస్తారు. ఆయుధ పూజ రోజున కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఇతర రంగాల్లో పనిచేసే వారంతా తమ ఆయుధాలకు కచ్చితంగా పూజలు చేస్తారు. ఇలా పూజ చేయడం వల్ల తాము ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా ఉంటామని, తాము చేపట్టబోయే ప్రతి పనిలోనూ విజయం సాధిస్తామని చాలా మంది నమ్ముతారు.

**సిద్ధిదాత్రీ పూజ..**

నవరాత్రుల్లో తొమ్మిదో రోజైన ఈ మహర్నవమి నాడు కొంతమంది ముక్తేశ్వరీ దేవిని పూజిస్తారు. దశ మహావిద్య పూజ, సప్తమాత్రిక, అష్టమాత్రిక పూజలు నిర్వహిస్తారు. నవదుర్గ శాక్తేయ సాంప్రదాయులు సిద్ధిధాత్రీ పూజ చేస్తారు. ఈ పండుగ పర్వదినాన పిండి వంటలతో ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఉత్తర భారతంలో మహా నవమి రోజున కన్య పూజలు నిర్వహిస్తారు.

**మహిషమర్దనికి నవమి హారతులు.. దనుజహారిణికి దశమి పూజలు**

యుగయుగాలుగా వెంటాడుతూ తరతరాల శిష్ట జనాలను బాధిస్తున్న అసుర మూకను సంహరించింది జగదంబిక. సృష్టిలో స్త్రీశక్తి ధైర్యస్థైర్యాలను చాటింది. అసురుల మీద వరుసగా ఒంటి చేత్తో ఎనిమిది రోజుల పాటు ఏకబిగిన యుద్ధం చేసిన ఆ అమ్మ నవమినాడు లోకకంటకుడైన మహిషాసురుణ్ణి మట్టుపెట్టింది. దశమినాడు దేవతలను అనుగ్రహిస్తూ రాజ రాజేశ్వరీదేవిగా అవతరించింది.

యుగయుగాలుగా వెంటాడుతూ తరతరాల శిష్ట జనాలను బాధిస్తున్న అసుర మూకను సంహరించింది జగదంబిక. సృష్టిలో స్త్రీశక్తి ధైర్య స్థైర్యాలను చాటింది. అసురుల మీద వరుసగా ఒంటి చేత్తో ఎనిమిది రోజుల పాటు ఏకబిగిన యుద్ధం చేసిన ఆ అమ్మ నవమినాడు లోకకంటకుడైన మహిషాసురుణ్ణి మట్టుపెట్టింది. దశమినాడు దేవతలను అనుగ్రహిస్తూ రాజ రాజేశ్వరీదేవిగా అవతరించింది.

భక్తుల పాలిట కరుణార్ద్రహృదయ అయిన రాజరాజేశ్వరీదేవి దశమినాటి జాబిలిలా ప్రకాశిస్తూ శ్రీమాతగా, శ్రీమహా రాజ్ఞిగా స్తుతులు అందుకుంటోంది. శ్రీమత్ సింహాసనేశ్వరిగా దర్శనమిచ్చి విశ్వశాంతిని వికసింపజేస్తోంది, విజయాలు చేకూరుస్తోంది. అందుకే దేవీనవరాత్రుల్లో మహానవమి, విజయ దశమి తిథులకు అంత ప్రాముఖ్యత వచ్చింది. ఆచార సంప్రదాయాలను అనుసరించి నవమి నాడు నవదుర్గలలోని సిద్ధిదాత్రిని, దశమినాడు రాజరాజేశ్వరీ మాతను అర్చిస్తుంటారు అమ్మవారి భక్తులు.

**ముగురమ్మల మూలపుటమ్మ.. చాల పెద్దమ్మ**

నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదో రోజు మహా నవమి మహోత్సవం. దుర్గాదేవి రూపమైన సిద్ధిధాత్రిని ఈ రోజున ఆరాధిస్తారు. దుర్గామాత ఈ అవతారంలోనే మహిషాసురుణ్ణి మట్టి కరిపించి లోకానికి కల్యాణం చేకూర్చింది. భక్తుల కోర్కెలను సిద్ధింపచేస్తుంది. అందుకే ఆ చల్లని తల్లిని.. 'అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ' అంటూ స్తుతిస్తాం. ఆ ముగ్గురమ్మలే మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి స్వరూపాలుగా పూజలు అందుకునే తల్లులు. 'చాల పెద్దమ్మ' అంటే మహాశక్తి స్వరూపిణి అని అర్థం. అండపిండ బ్రహ్మాండాలంతటా నిండిపోయిన శక్తిస్వరూపమే ఆమె. ఈ శక్తి స్వరూపిణి సమస్త జీవరాశుల్లోనూ ఇమిడి ఉంటుంది.



సృష్టి ప్రారంభంలో అవతరించిన దివ్యశక్తి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను సృజించింది. లక్ష్మి, సరస్వతులను సృష్టించి విష్ణువు, బ్రహ్మలకు ఇచ్చింది. ఈ జగన్మాతను ఆరాధించే శివయ్య సకల సిద్ధులనూ పొందాడు. తనలో సగం చేసుకుని శివుడు అర్ధనారీశ్వరుడు అయ్యాడు. శివుని శరీరంలో ఎడమ వైపున ఉండే తల్లే సిద్ధిదాత్రీ దేవి అన్నది సాధకుల విశ్వాసం. ఆ శక్తిస్వరూపిణి అతీంద్రియ శక్తులను సైతం సిద్ధింపచేస్తుంది.

**సిద్ధిధాత్రి రూప విలాసం**

మహానవమి నాడు పూజలందుకునే దుర్గమ్మ సిద్ధిధాత్రి రూపంలో నాలుగు చేతులతో పద్మం మీద కూర్చుని ఉంటుంది. కమలం, గద, శంఖ, చక్రాలను ధరించి ఉంటుంది. ఈ రూపంలో దుర్గ అజ్ఞానాన్ని తొలగించి బ్రహ్మన్ని గ్రహించేందుకుగానూ జ్ఞానాన్ని అందిస్తుంది. చుట్టూ ఉన్న సిద్ధులు, గంధర్వులు, యక్షులు, దేవతలు, రాక్షసులు అమ్మను పూజిస్తుంటారు. అణిమ (దేవునికి సమానమైన కీర్తిని గడించటం), మహిమ (ఘనత వహించే శక్తి), గరిమ (బరువును పెంచుకోగల శక్తి), లఘిమ (బరువును తక్కువచేసి చూపగల శక్తి), ప్రాప్తి (అదృష్టం), ప్రాకామ్యం (దూర దర్శనం, దూర శ్రవణం, ఆకాశ గమనం తదితర శక్తులు), ఈశాత్వం (దిక్పాలకులను నియంత్రించే శక్తి), వశిత్వం (సకల జీవరాశులనూ అదుపుచేయగల శక్తి) అనే ఎనిమిది అతీంద్రియ శక్తులు ఈ తల్లి వశంలోనే ఉంటాయి. ఈ కారణం వల్లే శక్తి స్వరూపాలైన ఆయుధాలకు నవమినాడు భక్తిగా ఆయుధ పూజల చేస్తుంటారు.

**చల్లని తల్లి దుర్గమ్మ**

మహిషమర్దనం తరువాత విశ్వశాంతి కోసం తన రౌద్ర రూపాన్ని విడిచి చల్లని తల్లిగా దుర్గమ్మ అవతరించి భక్తులను కరుణిస్తోంది. అప్పటి ఆ అమ్మ రూపమే రాజరాజేశ్వరి. పరమేశ్వరుని అంకాన్ని ఆసనంగా చేసుకుని, చేతిలో చెరకుగడతో, చిరుదరహాసంతో శోభాయమానమై ప్రకాశించే జగన్మాతను భక్తితో పూజించాలి. అనంతశక్తి స్వరూపిణి అయిన ఈ తల్లిని ప్రసన్నం చేసుకోవడానికి కుంకుమార్చనలు, సువాసినీ పూజలు చేస్తుంటారు.

**అవి కూడా విజయోత్సవాలే!**

అమ్మవారు మహిషాసురుణ్ణి వధించిన రోజు విజయదశమి అన్నది ప్రశస్తం. కానీ ఆయా పురాణాలను అనుసరించి ఇతర సందర్భాలూ ఉన్నాయి. పాల సముద్రం నుంచి అమృతభాండం ఆవిర్భవించిన రోజే విజయదశమి అన్నారు. త్రేతాయుగంలో రావణాసురుణ్ణి శ్రీరాముడు సంహరించిన రోజును విజయ దశమిగా చెప్పారు. ద్వాపర యుగంలో పాండవులు అజ్ఞాతవాసానికి ముందు తమ ఆయుధాలను శమీవృక్షం తొర్రలో ఉంచారు. తిరిగి వచ్చిన అనంతరం ఆ చెట్టుకు పూజచేసి, ఆయుధాలను తీసుకున్నారు. యుద్ధంలో కౌరవులపై విజయం పొందిన రోజే విజయదశమి అని కూడా చెబుతారు.

రాజరాజేశ్వరీదేవి స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. అనంతశక్తి స్వరూపమైన శ్రీచక్రానికి అధిష్టాన దేవత. రాజరాజేశ్వరీ అష్టకంలో ఆదిశంకరాచార్యులు అమ్మ రూప గుణ లావణ్యాలను వివరించారు.

విజయదశమి సందర్భంగా అమ్మవారికి కలశం పెట్టి, శ్రీరాజరాజేశ్వరీ అష్టోత్తరం పఠిస్తూ పూజలు చేసి, ఆ తల్లికి ఇష్టమైన లడ్డూతో పాటు షడ్రసోపేతమైన భోజన పదార్థాలతో మహానివేదన చేస్తారు. విజయదశమిరోజు అమ్మవారికి సామూహికంగా అర్చనలు చేసి, ఉద్వాసన పలికి, నిమజ్జనం చేసే సంప్రదాయం కూడా ఉంది.

శరన్నవరాత్రి మహోత్సవాల్లో అమ్మవారిని రోజుకో రూపంగా అలంకరించడం తెలిసిందే. చివరి అలంకారంగా శ్రీ రాజరాజేశ్వరీదేవిని దర్శింపచేస్తారు. సకల భువన బ్రహ్మాండాలకు రాజరాజేశ్వరీదేవి ఆరాధ్య దేవత. మహాత్రిపురసుందరిగా, అపరాజితాదేవిగా కూడా భక్తులు పూజిస్తారు. రాజరాజేశ్వరీ అమ్మవారిని పూజించే వారికి విజయాలు కలుగుతాయని దేవీపురాణం తెలియచేస్తోంది. ఈ పర్వదినాల్లోనే కాదు.. నిత్యం అమ్మను స్మరించి, సుఖసంతోషాలతో వర్ధిల్లుదాం.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజయదశమి మహోత్సవం సందర్భంగా మధురవాడలోని పలు మండపాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు ప్రసాదాన్ని అందించారు. శుక్రవారం ఆమె సింహగిరి కాలనీ పందులు ఫారం ప్రాంతంలో దుర్గ దేవి మండపం వద్ద ఫ్రెండ్లీ యంగ్ స్టార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం మరియు మధురవాడ టైలర్స్ కాలనీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని వేళలా ఆ దుర్గమ్మ తల్లి నగర ప్రజలను, విశాఖ నగర అభివృద్ధికి పాటుపడాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.

## శ్రీ నూకాంబిక ఆలయంలో ఘనంగా దసరా పూజలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా అమ్మవారికి శుక్రవారం సహస్ర కమల అర్చన తోమాల సేవ నిర్వహించారు.ఉచిత భోజనం విరాళా దాతలు పనతాల కామేశ్వరరావు భాగ్యం, సాయి మోగేష్ భవాని దంపతులు సహకారంతో భక్తులకు అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో రైతు బజార్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల



ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు విజయవాడలోని రైతుబజార్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్ లో ఉన్న రైతు బజార్లలో ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై స్వయంగా పరిశీలన చేపట్టారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ ను రూ.124కు విక్రయించాలని ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఆ మేరకు రైతు బజార్ లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు ఏర్పాటు చేయించారు. ఇక, ప్రతి రేషన్ కార్డుపై రిఫైన్డ్ ఆయిల్‌ను గరిష్ఠంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో... రాష్ట్రంలోని కోటి 49 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు ద్వారా సబ్సిడీ ధరలపై వంట నూనె అందనుంది.


### పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన, ఎంఎస్ఎల్ సోలార్ వారి విజయదశమి శుభాకాంక్షలు


msl
9347052341 : వాట్సాప్



నాణ్యమైన సోలార్ ప్రాజెక్టు అమర్చటంలో అనుభవం వున్న నిపుణులు, కేంద్రప్రభుత్వ, ఎం మ్ ఎన్ ఆర్ ఈ,, సూచించిన డీ సీ ఆర్ పేనల్స్, ఇన్వెర్టు, హాట్ డిప్ గేల్వనైజడ్ స్ట్రక్చర్, ఇరవై అయిదు సంవత్సరాలు వినియోగదారులకు గ్రిడ్ కనెక్ట్ చేసే, పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజీలి యోజన, సంస్థ "ఎం ఎస్ ఎల్ సోలార్ " కేంద్ర ప్రభుత్వ రాయితీ 78వేల రూపాయల వరకు, వినియోగదారులకు బ్యాంకు రుణ సదుపాయం, డిస్కాంకు సమర్పించ వలసిన పత్రాలను కూడా "ఎం ఎస్ ఎల్" సోలార్ కంపెనీ వారే చేసి, పి ఎం సూర్య ఘర్ ముఫ్తి బిజీలి యోజన పథకం సత్ఫలితాల కోసం కంపెనీ కృషి.



### విజయదశమి శుభాకాంక్షలు




ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన

ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది

| సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు సామర్థ్యం (లోడ్) | ఉత్పత్తి అయ్యే యూనిట్లు (సుమారు) | వినియోగదారునికి వస్తున్న ప్రస్తుత బిల్లు | సోలార్ ఏర్పాటుకు తరువాత వచ్చే బిల్లు (సుమారు) | ఏడాదికి ఆదా (సుమారు) | ప్రభుత్వ రాయితీ |
|---|---|---|---|---|---|
| 1 కిలోవాట్ | 120 యూనిట్లు | రూ 1000/- | రూ 338/- | రూ 8000/- | రూ 30,000/- |
| 2 కిలోవాట్లకు | 240 యూనిట్లు | రూ 2000/- | రూ 333/- | రూ 20,000/- | రూ 60,000/- |
| 3 కిలోవాట్లకు | 360 యూనిట్లు | రూ 3000/- | రూ 1000/- | రూ 32,000/- | రూ 78,000/- |

ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది.

ఇంటి పైకప్పు పై కనీసం 10 చ.మీ./ 100 చ.అ. స్థలం లో 1kWp సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు

Union Bank | SBI | Bank of Baroda | Bank of India | Indian Bank | Canara Bank | Bank of Maharashtra


Sector-5, Opp Sivaji Park North Gate, MVP Colony, Visakhapatnam -530017
8885134562 info@raypower.in www.raypower.in

### విశాఖ సమాచారమ్ వార్షికోత్సవం మరియు విజయదశమి శుభాకాంక్షలు



విశాఖ సమాచారమ్ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి పాత్రికేయ సోదరులకు దసరా శుభాకాంక్షలు.
విజయదశమి సందర్భంగా మిత్రులకు,
శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

**అర్జిల్లి దాసు , ప్రధాన కార్యదర్శి**
జాతీయ మత్స్యకారుల వేదిక, గంగవరం, విశాఖపట్నం
సెల్ : 7013568744. 9849807388.








VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.